LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,294 | పేజీలు -12 | బుధవారం - 18 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి

ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ
- సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ఎన్ఓసీ మంజూరుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూల స్పందన
- తుపాకులగూడెం వద్ద ఇప్పటికే పూర్తయిన బ్యారేజీ నిర్మాణం
- నిబంధనల ప్రకారం పరిహారం, పునరావాస నిధులు ఇచ్చేందుకు తెలంగాణ సిద్ధం



హైదరాబాద్:ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి సంబంధించి వెంటనే నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీ చేయాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టు సమగ్ర వివరాలను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి వివరించి, త్వరితగతిన ఎన్ఓసీ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం విష్ణుదేవ్ సాయి సానుకూలంగా స్పందిస్తూ, ఎన్ఓసీ ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రజల తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం సమ్మక్క సాగర్ బ్యారేజీలో

మిగతా..2లో



నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి బయటకు

తీసుకురావడం నా బాధ్యత

- తన తల్లిదండ్రుల అనుబంధంపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్న నేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై తీవ్రస్థాయిలో స్పందించారు.
- విమర్శకుల హృదయాల్లో భయం, కోపం, ద్వేషం అనే వల అల్లుకుపోయిందని, అందుకే వారు ప్రేమను అనుభూతి చెందలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు పెట్టారు.




హైదరాబాద్: బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల హృదయాల్లో భయం, కోపం, ద్వేషం అనే వల అల్లుకుపోయిందని రాహుల్ గాంధీ తన పోస్టులో పేర్కొన్నారు. ఆ వల వారిని ప్రేమను అనుభూతి చెందకుండా, దాన్ని వ్యక్తం చేయకుండా అడ్డుకుంటోందన్నారు. నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి బయటకు తీసుకురావడం తన బాధ్యత అని వ్యాఖ్యానించారు. తద్వారా వారు కూడా తమ జీవితాల్లో ప్రేమ, ఆప్యాయతలలోని అందాన్ని, ఆనందాన్ని అనుభవించగలరని పేర్కొన్నారు. తన పోస్టు చివరలో 'సత్యం శివం సుందరం' అని రాశారు. దీనితో పాటు కర్ణాటకలోని హళేబీడులో ఉన్న హొయసలేశ్వర

మిగతా..2లో

క్వాడ్ భేటీకి మోదీ..

ఇండో-పసిఫిక్ భద్రతపై కీలక చర్చలు

ప్రధాని నరేంద్ర మోదీ ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో అడుగుపెట్టారు.



ఆసియాన్-భారత్, తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు సోమవారం ఆయన అక్కడికి చేరుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంగళవారం జరగనున్న క్వాడ్ దేశాల అధినేతల సమావేశంపై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, ఆర్థిక సహకారం, వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలు ఈ భేటీలో ప్రధానంగా చర్చకు రానున్నాయి. మంగళవారం జరిగే ఏడో క్వాడ్ లీడర్స్ సమిట్‌లో ప్రధాని మోదీతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని సనాయే తకాయిచి పాల్గొననున్నారు. రెండేళ్లకు పైగా విరామం తర్వాత నాలుగు దేశాల అధినేతలు ఒకే వేదికపై సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశంలో కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల భద్రత, సముద్ర మార్గాల పర్యవేక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో వాణిజ్య నౌకల రక్షణపై చర్చించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, రక్షణ రంగానికి అవసరమైన ఖనిజాల సరఫరాలో ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంపై నాలుగు దేశాలు దృష్టి పెట్టనున్నాయి.

చైనా పర్యటనకు ముందు ట్రంప్ కీలక భేటీ

మనీలాలో క్వాడ్ సమావేశం ముగిసిన కొద్ది రోజులకే ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వేదిక (ఏపీఈసీ) సదస్సులో పాల్గొనడంతో పాటు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో

మిగతా..2లో



ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

ఈ రూట్‌లో స్పెషల్ ట్రైన్స్..

తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కాట్పాడి, పెరంబూర్, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ,

పోదనూర్-బరౌనీ స్పెషల్ ట్రైన్: 06139 నెంబర్ గల పోదనూర్, బరౌనీ మధ్య రాకపోకలు సాగించే ఈ స్పెషల్ ట్రైన్ ఈ నెల 18న బుధవారం ఉదయం 06:15 గంటలకు పోదనూర్ నుంచి బయలుదేరి, శుక్రవారం మధ్యాహ్నం 1:30కు బరౌనీ చేరుకుంటుంది. ఈ ట్రైన్ ఒంగోలు, విజయవాడ, ఖమ్మం, వరంగల్, సిర్పూర్ కాగజ్‌నగర్.

మిగతా..2లో

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర

గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు



- అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠా గుట్టును హైదరాబాద్ పోలీసులు రట్టుచేశారు.
- ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి నుంచి రూ. 10 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్, నవంబర్ 17: ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయిని తరలిస్తున్న ఓ ముఠాను తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే..

ఆత్మకథలో ఎందుకు రాయలేదు?



- సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన లేదన్న కేటీఆర్
- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే సమాధానం చెప్పాలని డిమాండ్
- ఇది ప్రజల పోరాట ఫలితం.. సోనియా దయాభిక్ష కాదని స్పష్టీకరణ
- ఉద్యమ కాలం నాటి పాదయాత్రను గుర్తు చేసుకుంటూ పోస్ట్

అక్వాన్ ఎఫెక్ట్.. నెల్లూరులో 200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

బంగాళాఖాతంలో కొనసాగుతున్న 'అక్వాన్' తుపాను

సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం



అమరావతి : దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను మరింత బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో కదిలిన ఈ తుపాను, మంగళవారం సాయంత్రానికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. ప్రస్తుతానికి ఇది చెన్నైకి 610 కిలోమీటర్లు,

మిగతా..2లో

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత..

ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా




- అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు.

అమరావతి, నవంబర్ 17: అనంతపురం జిల్లా గుమ్మగట్ట కేజీబీవీలో 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. ఈ ఘటనపై ప్రజారోగ్య సంచాలకుడు ఆర్. వెంకటరమణ, జిల్లా అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గత రాత్రి భోజనంలో సాంబారు తిన్న తర్వాత సుమారు 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రికి అధికారులు వివరించారు.

బ్లో అవుట్ ఘటన.. తక్షణమే సేఫ్టీ ఆడిట్

నిర్వహించాలన్న డిప్యూటీ సీఎం పవన్



- కోనసీమ జిల్లాలో బ్లో అవుట్ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు.
- ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.
- వరుస బ్లో అవుట్ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు.

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

ఏపీకి సాయంపై కీలక చర్చ

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలతో సీఎం చంద్రబాబు భేటీ
- రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టుపై చర్చ
- తుపాను నష్టాలకు ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
- నష్టానికి సంబంధించిన నివేదికలు ఇప్పటికే పంపామని వెల్లడి



అమరావతి : సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన కేంద్ర మంత్రితో చర్చించారు. ముఖ్యంగా రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రతిపాదనలు అమలు చేసే అంశంపై నిర్ణయం తీసుకోవాలని, తుపానుల వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఇటీవల రాష్ట్రంలో అర్నబ్,

మిగతా..2లో

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు.. అభయహస్తం కాస్తా శూన్యహస్తమైంది

కాంగ్రెస్ మేనిఫెస్టోను మోసాల చిట్టాగా అభివర్ణించిన హరీశ్‌రావు

పవిత్ర గ్రంథాల మీద చేసిన ప్రమాణాలను గాలికొదిలేశారని విమర్శలు

38 క్యాబినెట్ భేటీలు జరిగినా 6 గ్యారెంటీలకు చట్టబద్ధత ఏదని ప్రశ్న



హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టి.హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సరిగ్గా మూడేళ్ల క్రితం విడుదల చేసిన మేనిఫెస్టోను మోసాల చిట్టాగా మార్చేశారని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. ప్రజలకు అండగా ఉంటామని చెప్పిన 'అభయహస్తం' కాస్తా, నేడు ప్రజలకు ఏమీ ఇవ్వని 'మొండిహస్తం', 'శూన్యహస్తం'గా మారిపోయిందని ఎద్దేవా చేశారు.

మిగతా..2లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

మొదటి పేజీ తరువాయి

నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ..

ఏపీకి సాయంపై కీలక చర్చ

మురసు తుపానులతో పాటు ఎల్‌నినో ప్రభావం వల్ల జరిగిన నష్టం గురించి నిర్మలా సీతారామన్‌కు వివరించారు. తుపానుల నష్ట అంచనాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికలను ఇప్పటికే కేంద్రానికి పంపామని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. అధికారిక సమావేశం అనంతరం, సీఎం చంద్రబాబు ఢిల్లీలో ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నివాసంలో జరిగే ఒక శుభకార్యానికి హాజరుకానున్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత రాత్రికి ఆయన అమరావతికి తిరిగి పయనం కానున్నారు.

కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు అస్వస్థత..

ఘటనపై మంత్రి సత్యకుమార్ ఆరా

నలుగురు విద్యార్థులను గుమ్మగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందజేశామన్నారు. మిగిలిన విద్యార్థులకు వసతి గృహంలోనే అవసరమైన వైద్య సేవలు, లక్షణాలను బట్టి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, పరిస్థితి అదుపులోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించాలని.. విద్యార్థులందరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అక్వాన్ ఎఫెక్ట్.. నెల్లూరులో
200 మీటర్లు ముందుకొచ్చిన సముద్రం

మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ముంచుకొస్తున్న తుపాను ముప్పును దృష్టిలో ఉంచుకుని రైతులు వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరించారు. తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లా తీరంలో సముద్రం తీవ్ర అల్లకల్లోలంగా మారింది. గంటగంటకూ అలల ఉద్ధృతి పెరుగుతోంది. పలుచోట్ల సముద్రపు నీరు 50 మీటర్ల నుంచి 200 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు సముద్రంలోకి చేపలవేటను తక్షణమే నిలిపివేశారు. జువ్వలదిన్నె హార్బర్‌లో 80కి పైగా మరబోట్లను సురక్షితంగా లంగరు వేశారు. తీర ప్రాంతంలో కృష్ణపట్నం పోర్టులో 3వ నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగం పటిష్ఠ రక్షణ చర్యలు చేపట్టింది. మరోవైపు ఈ తుపాను వర్షాలతో సోమశిల, కండలేరు జలాశయాలు నిండితే తాగు, సాగునీటి కష్టాలు తీరుతాయని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే..

ఆత్మకథలో ఎందుకు రాయలేదు?

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని సూటి ప్రశ్న సంధించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే, ఆమె రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు తాను చేపట్టిన పాదయాత్రకు 15 ఏళ్లు పూర్తయినట్లు తెలిపారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు ఆరు రోజుల పాటు సాగిన ఆ పాదయాత్ర తనకు ఓ గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీపై, కాంగ్రెస్‌పై ఆయన ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ మేనిఫెస్టోకు మూడేళ్లు..

అభయహస్తం కాస్తా శూన్యహస్తమైంది

మల్లికార్జున ఖర్గే సమక్షంలో మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటి పవిత్ర గ్రంథాలతో సమానంగా భావించి ప్రతి హామీని అమలు చేస్తామని నాడు రేవంత్ రెడ్డి ప్రమాణం చేశారని హరీశ్‌రావు అన్నారు. మూడేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేరలేదని ఆరోపించారు. ఓట్లేసిన ప్రజలనే కాకుండా ప్రమాణం చేసిన పవిత్ర గ్రంథాలను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేకపోయారో రేవంత్ రెడ్డి, ఖర్గే, శ్రీధర్ బాబు, భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తొలి మంత్రివర్గ సమావేశంలోనే 'ఆరు గ్యారెంటీ'లకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్, ఇప్పటివరకు 38 క్యాబినెట్ భేటీలు నిర్వహించినా ఎందుకు ఆ పని చేయలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. హామీలను ఎగ్గొట్టి ప్రజలను వంచించడమే కాంగ్రెస్ ఏకైక విజయమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మోసపూరిత విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర
గంజాయి రవాణా ముఠా గుట్టురట్టు

పోలీసులు కథనం ప్రకారం.. అంతర్రాష్ట్ర గంజాయి రవాణా, విక్రయాలపై.. హైదరాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు గంజాయిని తరలిస్తూ దందా కొనసాగిస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు చేశారు. బాలాపూర్ పోలీసులు, చార్మినార్ టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి.. గంజాయి రవాణా చేస్తున్న ముఠాపై దాడి చేశారు. ఈ ఆకస్మిక దాడిలో అంతరాష్ట్ర గంజాయి రవాణాదారుడు మహమ్మద్‌ను అరెస్ట్ చేయగా.. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి రూ. 10.50 లక్షల విలువైన 21 కేజీల ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాలోని బెర్హంపూర్ నుంచి హైదరాబాద్‌కు ఈ గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించారు. కాగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామని.. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు వెల్లడించారు.

నిజమైన హిందువుగా వారిని ఆ వల నుంచి
బయటకు తీసుకురావడం నా బాధ్యత



ఆలయంలోని శివపార్వతుల శిల్పం ఫొటోను పంచుకున్నారు. ఆ శిల్పంలో శివుడు, పార్వతీదేవి నందిపై ఆసీనులై ఉన్నారు. రాహుల్ గాంధీ ఇటీవల తన తల్లి సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైంది. తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ తల్లిదండ్రులైన సోనియా గాంధీ, రాజీవ్ గాంధీల మధ్య ఉన్న ప్రేమానుబంధం గురించి మాట్లాడారు. తమ కుటుంబంలో ప్రేమ, ఆప్యాయతలను బహిరంగంగా వ్యక్తం చేసే స్వేచ్ఛాయుత వాతావరణం ఉండేదని వివరించారు. మధ్యాహ్నం, రాత్రి భోజన సమయాల్లో తన తండ్రి కూర్చుని ఉండగా, తన తల్లి ఆయన ఒడిలో కూర్చునేవారని రాహుల్ తెలిపారు. చిన్నతనంలో తనకు ఇదంతా సాధారణంగానే అనిపించేదని, అయితే పెద్దయ్యాక స్నేహితుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఇతర కుటుంబాల్లో తల్లిదండ్రులు ఈ విధంగా బహిరంగంగా ప్రేమను వ్యక్తం చేయరని అర్థమైందని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. తాజాగా రాహుల్ చేసిన పోస్టు ఈ వివాదానికి మరింత ప్రాధాన్యత తీసుకొచ్చింది.

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ ఇవ్వండి: ఛత్తీస్‌గఢ్ సీఎంకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి



నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతించాలని, మిగిలిన క్లియరెన్సుల విషయంలోనూ సహకరించాలని కోరారు. కరవు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను వినియోగించుకోవడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. గతంలో ఈ ప్రాజెక్టును కాంతనపల్లి వద్ద ప్రతిపాదించగా, అక్కడ 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే పరిస్థితి ఉండేది. దీనివల్ల 17 ఆదివాసీ గ్రామాలు మునిగిపోవడంతో పాటు భద్రత, మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఏర్పడింది. దాంతో ముంపు తీవ్రతను కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చినట్లు ముఖ్యమంత్రి వివరించారు. ప్రాజెక్టు ప్రభావంపై అధ్యయనం జరిపేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ సర్కార్ రూ. 9.883 కోట్లను ఏప్రిల్‌లోనే చెల్లించింది. అనంతరం క్షేత్రస్థాయి అధ్యయనం పూర్తి చేసిన ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి అందజేసింది. తుపాకులగూడెం వద్ద బ్యారేజీ నిర్మించడం వల్ల ఛత్తీస్‌గఢ్ పరిధిలో కేవలం 33 ఎకరాల భూమి మాత్రమే ముంపునకు గురవుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. అత్యంత భారీ వరదలు వచ్చిన సందర్భంలో కూడా ఈ ముంపు ప్రాంతం 100 ఎకరాలకు మించదని తేలింది. తుపాకులగూడెం వద్ద ఇప్పటికే సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద ఈ బ్యారేజీ నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలుగా ఉంది. ఛత్తీస్‌గఢ్ భూభాగంలో అవసరమైన భూసేకరణ, పరిహారం, పునరావాస చర్యలకు సంబంధించి నిబంధనల ప్రకారం నిధులు చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయినందున ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎన్ఓసీ జారీతో పాటు ఇతర అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బ్లూ అవుట్ ఘటన.. తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలన్న డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి, నవంబర్ 17: కోనసీమ జిల్లాలో బ్లో అవుట్ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. వరుస బ్లో అవుట్ ఘటనల నేపథ్యంలో భద్రతా చర్యలపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. తీవ్రత, పరిసర గ్రామాల ప్రజల భద్రత తదితర అంశాలపై డిప్యూటీ సీఎం.. జిల్లా కలెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. (మంగళవారం) తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో పెద్ద శబ్దంతో ఒక్కసారిగా గ్యాస్ వెలువడినట్లు కలెక్టర్ తెలిపారు. గ్యాస్ లీకేజీ ప్రాంతానికి కిలోమీటరు పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలందరినీ నగరంలోని పునరావాస కేంద్రానికి తరలించినట్లు అధికారులు వివరించారు. ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేసినట్లు పవన్‌కు కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే ఓఎన్జీసీ సాంకేతిక బృందం బావి వద్దకు చేరుకుని గ్యాస్ లీకేజీని అరికట్టే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. మరో ఐదు గంటల్లో పరిస్థితి అదుపులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఇటీవల తరచూ గ్యాస్ లీకేజీ ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఓఎన్జీసీ చైర్మన్, ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్యాస్ లీకేజీ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలు



జారీ చేశారు.

క్వాడ్ భేటీకి మోదీ.. ఇండో-పసిఫిక్ భద్రతపై కీలక చర్చలు

మొదటి పేజీ తరువాయి

ఆయన భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో మనీలాలో జరిగే క్వాడ్ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. అయితే క్వాడ్ ఏ ఒక్క దేశానికి వ్యతిరేకంగా ఏర్పడిన కూటమి కాదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. చైనాను లక్ష్యంగా చేసుకుని ఈ కూటమి పనిచేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేయడమే క్వాడ్ లక్ష్యమని వెల్లడించారు. భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా దేశాలతో కూడిన క్వాడ్ ప్రయాణం 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన సునామీ తర్వాత ప్రారంభమైంది. ఆ సమయంలో బాధిత దేశాలకు ఈ నాలుగు దేశాలు కలిసి సహాయక చర్యలు చేపట్టాయి. 2007లో తొలిసారి అధికారిక స్థాయిలో సమావేశమయ్యాయి. కొంతకాలం మందగించిన ఈ కూటమి.. 2017లో మళ్లీ క్రియాశీలమైంది. 2021లో క్వాడ్ సమావేశాలు దేశాధినేతల స్థాయికి చేరాయి. అదే ఏడాది మార్చి 12న తొలి వర్చువల్ శిఖరాగ్ర సమావేశం జరిగింది. అప్పటి నుంచి సంప్రదాయ భద్రతా అంశాలకే పరిమితం కాకుండా సాంకేతికత, మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, విపత్తుల సమయంలో సహకారం వంటి అంశాలకూ క్వాడ్ తన కార్యాచరణను విస్తరించింది. 2024 సెప్టెంబర్ 21న అమెరికాలోని విల్మింగ్టన్‌లో చివరిసారిగా క్వాడ్ దేశాధినేతల సమావేశం జరిగింది. 2025లో భారత్‌లో జరగాల్సిన తదుపరి సమావేశం నిర్వహణకు నోచుకోలేదు. దీంతో మనీలాలో జరిగే భేటీ నాలుగు దేశాల మధ్య సహకారాన్ని సమీక్షించుకోవడానికి కీలక వేదికగా మారనుంది. 2021లో ఈ స్థాయి సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి క్వాడ్ లీడర్స్ సమిట్‌కు హాజరైన ఏకైక నేత ప్రధాని మోదీ కావడం విశేషం.

క్వాడ్ అజెండాలో నాలుగు ప్రధాన అంశాలు

క్వాడ్ ప్రధానంగా నాలుగు అంశాలపై దృష్టి సారిస్తోంది. సముద్ర, అంతర్జాతీయ భద్రత; ఆర్థిక అభివృద్ధి, భద్రత; కీలక, ఆధునిక సాంకేతికతలు; మానవతా సహాయం, విపత్తుల నిర్వహణ వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. సముద్ర భద్రతలో భాగంగా ఇండో-పసిఫిక్ పార్ట్‌నర్‌షిప్ ఫర్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ కార్యక్రమం కీలకంగా ఉంది. దీని ద్వారా సముద్రంలో



అనుమానాస్పద కదలికలను గుర్తించడం, నౌకల రాకపోకలను పర్యవేక్షించడం, తీర ప్రాంత దేశాలకు సముద్ర కార్యకలాపాలపై మెరుగైన సమాచారం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే కీలక ఖనిజాల సరఫరా, ఓడరేవుల అభివృద్ధి, వాణిజ్య అనుసంధానంపై కూడా క్వాడ్ దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్, పోర్ట్స్ ఆఫ్ ది ఫ్యూచర్ పార్ట్‌నర్‌షిప్ వంటి కార్యక్రమాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్లు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ భద్రత వంటి సాంకేతిక రంగాల్లోనూ సహకారాన్ని పెంచుకోవాలని నాలుగు దేశాలు భావిస్తున్నాయి. ఆరోగ్య భద్రత, క్యాన్సర్ నివారణ, విపత్తుల సమయంలో సహాయక చర్యల కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి.

భారత్-ఫిలిప్పీన్స్ సంబంధాలపైనా చర్చలు


మోదీ పర్యటన కేవలం క్వాడ్ సమావేశానికే పరిమితం కాదు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌తోనూ ఆయన చర్చలు జరపనున్నారు. ఈ ఏడాది ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలు ఫిలిప్పీన్స్ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఉంది. రక్షణ రంగ సహకారం, సముద్ర భద్రత, వాణిజ్యం, రవాణా అనుసంధానం వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించే అవకాశం ఉంది. దక్షిణ చైనా సముద్రంలో చైనా-ఫిలిప్పీన్స్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ సమావేశం జరగడం గమనార్హం. 2025 ఆగస్టులో మార్కోస్ భారత్‌లో పర్యటించిన సమయంలో ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాయి. అప్పటి నుంచి రక్షణ రంగంలో సహకారం మరింత పెరిగింది. 2022లో భారత్‌తో కుదుర్చుకున్న 375 మిలియన్ డాలర్ల ఒప్పందం ప్రకారం ఫిలిప్పీన్స్ బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను కొనుగోలు చేసింది. ఈ క్షిపణులను కొనుగోలు చేసిన తొలి విదేశీ దేశం ఫిలిప్పీన్స్. 2024 ఏప్రిల్‌లో తొలి విడత క్షిపణులు ఆ దేశానికి చేరుకున్నాయి. భారత్ రక్షణ ఎగుమతులను పెంచుకునే ప్రయత్నంలో ఇది కీలక పరిణామంగా నిలిచింది. మరోవైపు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాలతోనూ ఫిలిప్పీన్స్ సముద్ర భద్రత విషయంలో కలిసి పనిచేస్తోంది. ఈ దేశాలతో నిర్వహిస్తున్న ఉమ్మడి సముద్ర కార్యకలాపాలను అనధికారికంగా 'స్క్వాడ్' అని పిలుస్తున్నారు. ఫిలిప్పీన్స్ క్వాడ్‌లో సభ్య దేశం కాకపోయినా.. ఈ నాలుగు దేశాలతోనూ పెరుగుతున్న సంబంధాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో దాని ప్రాధాన్యతను పెంచుతున్నాయి.

భారత్‌కు ఆసియాన్ దేశాలతో సంబంధాలు ఎంతో ముఖ్యమని ప్రధాని మోదీ తన పర్యటనకు ముందు పేర్కొన్నారు. భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానంలో ఆసియాన్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. అలాగే ప్రాంతీయ భద్రత, అభివృద్ధి కోసం భారత్ ముందుకు తీసుకొస్తున్న 'మహాసాగర్' దార్శనికతలోనూ ఆసియాన్‌కు ప్రాధాన్యత ఉందన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న సాంస్కృతిక సంబంధాలు.. ఇప్పుడు వాణిజ్యం, రవాణా, సముద్ర భద్రత, సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాల రూపంలో మరింత బలపడుతున్నాయని మోదీ పేర్కొన్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ సవాళ్లపై చర్చించేందుకు తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశం కూడా కీలక వేదిక అని తెలిపారు. సోమవారం ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ ఏర్పాటు చేసిన విందుకు మోదీ సంప్రదాయ ఫిలిప్పీన్స్ పురుషుల దుస్తులైన 'బరోంగ్ తగాలోంగ్' ధరించి హాజరయ్యారు. ఇదిలా ఉండగా.. మంగళవారం జరిగిన క్వాడ్ నేతల సమావేశం సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ప్రశంసించారు. మోదీ పక్కనే నిలబడి మాట్లాడుతూ.. "మోదీ గట్టి మనిషి" అని వ్యాఖ్యానించారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు సమావేశంలో ప్రత్యేకంగా నిలిచాయి. మొత్తంగా చూస్తే.. మనీలాలో జరిగే ఈ సమావేశాలు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, ఆర్థిక సహకారంపై క్వాడ్ దేశాల తదుపరి కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్నాయి. అదే సమయంలో ఆసియాన్ దేశాలతో భారత్ తన సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పర్యటన వేదికగా మారనుంది.

ప్రయాణికులకు గుడ్‌న్యూస్.. ఈ రూట్‌లో స్పెషల్ ట్రైన్స్..

మొదటి పేజీ తరువాయి

తిరుప్పూర్, ఈరోడ్, సేలం, కాట్పాడి, పెరంబూర్, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ, దానాపూర్, హాజీపూర్ స్టేషన్‌లలో ఆగనుంది. బెంగళూరు - దానాపూర్ స్పెషల్: 06530 నెంబర్ గల ఈ ప్రత్యేక రైలు ఈ నెల 20న శుక్రవారం రాత్రి 11:35 గంటలకు కావీఐ బెంగళూరు స్టేషన్ నుంచి బయలుదేరి, సోమవారం తెల్లవారుజామున 04:00 గంటలకు దానాపూర్ చేరుకుంటుంది. యలహంక, హిందూపూర్, ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు, రాయచూర్, కృష్ణా, వికారాబాద్, సికింద్రాబాద్, కాజీపేట, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, పిపారియా, నర్సింగ్‌పూర్, కట్ని, సత్నా, మానిక్‌పూర్, ప్రయాగ్‌రాజ్ ఛియోకీ, మీర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సర్, ఆరా స్టేషన్లలో ఆగనుంది. న్యూఢిల్లీ- బెంగళూరు స్పెషల్ ట్రైన్: 04006 నెంబర్ గల ఈ ప్రత్యేక ట్రైన్ ఈ నెల 18న బుధవారం మధ్యాహ్నం 13:20 గంటలకు న్యూఢిల్లీలో బయలుదేరి, శుక్రవారం ఉదయం 09:50 గంటలకు బెంగళూరు కంటోన్మెంట్ చేరుకుంటుంది. అలాగే 04005 నెంబర్ గల మరో ట్రైన్ 24న మధ్యాహ్నం 15:45 గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, గురువారం మధ్యాహ్నం 12:00 గంటలకు న్యూఢిల్లీ చేరుకుంటుంది. ఈ ట్రైన్ గుంతకల్లు, ధర్మవరం, శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం. మథుర, ఆగ్రా, గ్వాలియర్, ఝాన్సీ, భోపాల్, ఇటార్సీ, మన్మాడ్, షోలాపూర్, రాయచూర్, యలహంక స్టేషన్‌లలో ఆగుతుంది. ఈ ట్రైన్‌లో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. అయితే పైన



పేర్కొన్న నాలుగు ప్రత్యేక రైళ్లు కేవలం ఒక్కో సర్వీసు మాత్రమే అందుబాటులో ఉంటాయని.. టికెట్స్ త్వరగా అయిపోయే అవకాశం ఉంది కాబట్టి ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకోవాలని రైల్వే అధికారులు సూచించారు.

పక్షుల కోసమే జొన్నపంట వేసిన యువరైతు- మూగజీవాల పాలిట మనసున్న మారాజు

పక్షి ప్రేమికుడు శేఖర్ జముంకర్ పక్షుల ఆకలి తీర్చాలని నిర్ణయించుకున్నారు. తన సొంత పొలంలో అర ఎకరంలో జొన్నపంటతో సహజ ఆవాసాన్ని సృష్టించి వాటి ఆకలిని తీరుస్తున్నారు. ఆకలితో అలమటించే మనిషి తన బాధను మాటల్లో చెప్పగలడు. కానీ, నోరులేని ఆ మూగజీవాలు తమ ఆకలి బాధలను ఎలా చెపుతాయి? ముఖ్యంగా పెరుగుతున్న కాంక్రీట్ జంగల్స్ మధ్య గుక్కెడు నీటి కోసం, పిడికెడు గింజల కోసం పక్షులు పడుతున్న ఆవేదన వర్ణనాతీతం. లాభాల వేటలో పడి ప్రకృతిని సైతం మర్చిపోతున్న ఈ ఆధునిక కాలంలో, ఆ బుల్లి రెక్కల జీవుల ఆకలి తీర్చడమే తన జీవిత పరమావధిగా మార్చుకున్నారు ఓ యువ రైతు. తోటి జీవుల పట్ల ప్రేమ ఉంటే చిన్న ప్రయత్నం కూడా ఎంతటి అద్భుతాన్ని సృష్టిస్తుందో నిరూపిస్తూ, తన పొలాన్నే పక్షుల పాలిట అక్షయ పాత్రగా మార్చిన ఆ మనసున్న మారాజు కథ ఇది.

అర ఎకరంలో పక్షుల కోసం

మహారాష్ట్ర వార్ధా జిల్లాలోని హింగన్‌ఘాట్‌కు చెందిన యువ రైతు, పక్షి ప్రేమికుడు శేఖర్ జముంకర్ ఈ అద్భుతానికి శ్రీకారం చుట్టారు. తన సొంత పొలంలోని అర ఎకరం విస్తీర్ణంలో కేవలం పక్షుల కోసమే ఆయన జొన్న పంటను పండించారు. వ్యాపార లాభాల కోసం కాకుండా, పూర్తిగా ఆ మూగజీవాల ఆకలి తీర్చడానికి ఆ పంటను వదిలేశారు. ప్రస్తుతం జొన్నకంకులు ధాన్యంతో నిండి, ఆ పొలమంతా పక్షుల కిలకిలరాగాలతో నిండిపోయింది. చిలుకలతో సహా అనేక రకాల పక్షులు గుంపులుగా వచ్చి కంకుల్లోని గింజలను కదుపునిండా తింటూ కనువిందు చేస్తున్నాయి. జొన్న కంకుల్లోని పుష్టిగా, బాగా పెరిగిన గింజలు ఈ రెక్కల అతిథులకు ఒక



ప్రత్యేకమైన విందు భోజనంలా ఉపయోగపడుతున్నాయి. ఇది "మూగ జీవుల పట్ల కేవలం మాటలతోనే కాకుండా, చేతలతో ప్రేమను చూపాలి" అనే గొప్ప సందేశాన్ని తెలియజేస్తుంది.

స్ఫూర్తిదాయక ప్రయాణం

పక్షి శాస్త్రవేత్త ప్రవీణ్ కడు మార్గదర్శకత్వంలో 'నిసర్గసాథీ' (ప్రకృతి మిత్రుడు) అనే బృందంలో సభ్యుడిగా ఉన్న శేఖర్ జముంకర్ పక్షలకు ఆహారం అందించడంలో సహజ మార్గాన్నే అనుసరించకుండా, వాటికి ఒక స్థిరమైన ఆహార వనరుల్ని సృష్టించారు. ప్రఖ్యాత పక్షి శాస్త్రవేత్త డా.సలీం ఆలీని స్ఫూర్తిగా తీసుక

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

వచ్చే మార్చి కల్లా నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

బోనకల్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్ - 17: లోకల్ గైడ్ బ్యూరో : వచ్చే మార్చి కల్లా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. మంగళవారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణాల్లో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ నిర్మాణం పూర్తయిందన్నారు. ఆకాడమిక్ 4 బ్లాకుల్లో 3 బ్లాకులు పూర్తయి, ఫినిషింగ్ పనులు జరుగుతున్నట్లు, ఒక బ్లాక్ సెంట్రింగ్ వర్క్ పురోగతిలో ఉందన్నారు. సీనియర్ హాస్టళ్లు 9 లో 5 హాస్టళ్లు పూర్తవగా, ఒకటి మోంట్రింగ్ పురోగతిలో ఉండగా, 3 హాస్టళ్ల నిర్మాణాలు ప్లింత్ లెవెల్ పూర్తయ్యాయని అన్నారు. జూనియర్ 4 హాస్టళ్లకు సంబంధించి స్లాబ్ లు పూర్తయి, ఫినిషింగ్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు.కిచెన్ కం డైనింగ్ హాల్ సెంట్రింగ్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. గ్రౌండ్ లెవెల్ సంప్, ఓహెచ్ఎస్ఆర్ పనులు పురోగతిలో ఉన్నట్లు, టీచింగ్ స్టాఫ్ క్వార్టర్స్ ఎర్త్ వర్క్ పనులు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంతర్గత రోడ్లు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేసి, మార్చి కల్లా పూర్తి స్థాయిలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, డిఇ నాగేశ్వర చారి, ఏఇ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలు, వృద్ధులు,

దివ్యాంగులు,ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే

లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరి చేస్తుంది.

నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : అర్హులైన పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.కేతేపల్లి మండలానికి మంజూరైన నూతన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేముల వీరేశం మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఈ విడతలో నకిరేకల్ నియోజకవర్గానికి మొత్తం 5,356 పింఛన్లు మంజూరు కాగా, కేతేపల్లి మండలానికి 802 పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఆర్థిక అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, వృద్ధులకు సైతం త్వరలో పింఛన్లు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల అధికారులు, నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ముంగిటకే సహకార సేవలు..

ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు రంజిత్ కుమార్ అభినందనలు!

కోమట్లగూడెంకు నూతన పీఏసీఎస్ మంజూరు.. వైరా నియోజకవర్గానికి ఆరు సహకార సంఘాలు కేటాయింపు



కారేపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్) : రైతుల సంక్షేమం, గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి నూతన వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు ఎంతగానో దోహదపడుతుందని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, గాదెపాడు గ్రామ సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ అన్నారు. కారేపల్లి మండలం కోమట్లగూడెంలో నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) మంజూరు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గానికి ఆరు నూతన సహకార సంఘాలు మంజూరు కావడం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషి వల్లే నియోజకవర్గానికి ఈ సొసైటీలు మంజూరయ్యాయని కొనియాడారు. రైతుల సమస్యలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కోమట్లగూడెంలో నూతన పీఏసీఎస్ ఏర్పాటు వల్ల పరిసర గ్రామాల రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సహకార సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో రైతులకు ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు విలువైన సమయం ఆదా అవుతుందని, వ్యవసాయ కార్యకలాపాలకు మరింత వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 240 నూతన సహకార సంఘాల ఏర్పాటులో భాగంగా ఖమ్మం జిల్లాకు 20, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 15 సంఘాలు కేటాయించడం హర్షణీయమన్నారు. రైతుల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ వైరా నియోజకవర్గానికి ఆరు సహకార సంఘాలు మంజూరయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రైతు సంక్షేమానికి సహకరిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు భూక్యా రంజిత్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నూతన పీఏసీఎస్‌లతో రైతులకు మరిన్ని సేవలు చేరువై గ్రామీణ వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కుమార్తె జన్మదినం సంద ర్భంగా ఆలయ అభివృ ద్ధికి50 వేల విరాళం



నారాయణపేట నవంబర్ 17: మాగనూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ, గుడెబల్లూరు గ్రామానికి చెందిన ఆర్. వెంకటేష్ తన కుమార్తె స్వాతి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తన కుమారుడు అభినయ్‌తో కలిసి మాగనూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించు కున్నారు.అనంతరం కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారంగా 50 వేలు విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని ఆలయ కమిటీ కోశాధికారికే. కృష్ణయ్య, కార్యదర్శి భరత్ కుమార్ అందించారు.ఈ సందర్భం గా ఆలయ కమిటీ సభ్య లు వెంకటేష్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు దండు సత్యనా రాయణ, సీనియర్ పాత్రికే యులు ఎం. వెంకటయ్య, ఆలయ పూజారి నందు తదితరులు పాల్గొన్నారు. కుమార్తె జన్మదినాన్ని ఆధ్యాత్మికతతో పాటు సేవాభావంతో చిరస్మర ణీయంగా మార్చుకున్న వెంకటేష్ కుటుంబానికి హృదయపూర్వక అభి నందనలు తెలిపారు.ఆ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి అనుగ్రహం ఆ కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, స్వాతి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్ననన్నారు.

8 వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్

క్రీడల నిర్వహణ పనులు వేగంగా పూర్తి చేయాలి

సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడల నిర్వహణ పై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్





ఖమ్మం, నవంబర్ - 17: లోకల్ గైడ్ బ్యూరో :8 వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. మంగళవారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడల నిర్వహణ ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడల నిర్వహణ విజయవంతానికి చేపట్టే పనులు నాణ్యతలో రాజీ లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రూ. 3.12 కోట్ల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనుమతులు మంజూరై, ఒప్పందం పూర్తయిన పనుల్లో కొత్తగా నిర్మించిన సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌కు కావాల్సిన లైటింగ్ సదుపాయాల ఏర్పాటు చేయాలన్నారు. సింథటిక్ ట్రాక్‌కు అదనపు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చైన్ లింక్ మెష్ ఏర్పాటు, ప్రహరీ గోడ నిర్మాణం, ఇంటర్‌లాకింగ్ కాంక్రీట్ బ్లాక్ పేవ్‌మెంట్ల నిర్మాణం, అల్యూమినియం స్తంభాలతో హ్యామర్ త్రో కేజ్ ఏర్పాటు, స్టేడియం గేటు, ఆర్చ్ నిర్మాణం మరుగుదొడ్ల మరమ్మతులు, పెయింటింగ్, టైల్స్ మొదలైన వసతుల కల్పన పనులు చేయాలన్నారు. క్రీడాకారులకు, సందర్శకులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రధాన భవనం ప్రవేశ ద్వారం నుండి మెయిన్ గేట్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం, ప్రధాన భవనంలోని అథ్లెట్లు, కార్యాలయ గదులకు పెయింటింగ్, తలుపులు, కిటికీల అమరిక, ఎలక్ట్రికల్ మరమ్మతులు, వాకింగ్ ట్రాక్ లెవలింగ్, నేమ్ బోర్డుల ఏర్పాటు, సీటింగ్ గ్యాలరీల వద్ద టెన్షైల్ కోనికల్ స్ట్రక్చర్ షేడ్ ఏర్పాటు, ప్రధాన భవనంలోని అథ్లెట్, ఆఫీస్ టాయిలెట్ల మరమ్మతులు, గీజర్ల ఏర్పాటు, పార్కింగ్ ప్రాంతంలో చిప్స్ వేయడం, స్టేడియం ప్రాంగణంలో వీధి దీపాల ఏర్పాటు, ఓపెన్ వెల్ సబ్‌మెర్సిబుల్ మోటార్ ఏర్పాటు, సంప్ నుండి నీటి ట్యాంకులకు కనెక్షన్ల కల్పన, పీజీ కళాశాల మైదానం శుభ్రపరచడం, చదును చేయడం, నిరుపయోగ వాహనాల తరలింపు, టేబుల్ టెన్నిస్ కోర్టు పక్కన సీసీ డ్రైన్ నిర్మాణం, ప్రధాన భవనం పక్కనున్న 2 గ్యాలరీలకు పెయింటింగ్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుకు ఆర్టిస్టిక్ గ్రాఫిక్ పెయింటింగ్, స్విమ్మింగ్ పూల్ గదులు, ఇతర చిన్న తరహా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఖేలో ఇండియా క్రీడల సమయానికి ముందుగానే పనులన్నీ నాణ్యతతో పూర్తి చేసి, క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ టి. సునీల్ కుమార్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, హార్టికల్చర్ అధికారిణి అనితశ్రీ, డిఇ నాగజ్యోతి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రకటన సరే మరిసహాయం ఏది

రైతుల ఎదురుచూపు





కృష్ణ నవంబర్ 17: కరువు మండలంగా కృష్ణ మండలాన్ని ప్రకటించారు.కానీ పరిహారం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి అని కోటి ఆశలతో రైతులు సారవంతమైన నల్ల రేగాడి భూములో ఉన్న కాస్తో కూస్తో భూములో మండలం కేంద్రముతో పాటు హిందూపూరు, ముడుమాల్, చేగుంట, అలమపలి, కూన్సీ, తంగడిగి, ఐనాపూరు, తదితరులు గ్రామంలో పందల ఎకరాలు భూములో అప్పులు సప్పులు చేసి పత్తి సాగు చేశారు. జూన్, జులైలో కురిసినట్టు కురిసిన వర్షాలకు ఎకరానికి ముపై వెలనుండి నలభై వెలవరకు ఎరువులు, మందులు, విత్తనాలు, కూలీలు చొప్పున ఖర్చులు ఆకాశం వైపు చూస్తూ చివరికి ఆగస్టు, సెప్టెంబర్ నెలలో వర్షాలు కురువపోవడ ముతో, పెట్టిన పత్తి విత్తనాలు మొక్కలు మొలచిన రెండుసార్లు విత్తనాలు పెట్టిన ఉన్నా మొక్కలు సంరక్షణ చేసిన చెట్టుకు పది నుండి పన్నెండు కాయలు రక్షించుకుని పండిన పత్తి విడిపించిన చేసిన అప్పులు ఖర్చులు సరి పోక, చేసిన అప్పులు మిత్తెలు కట్టని స్థితిలో రైతులు ఉన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించి నేటికు పంట నష్టం అందించక రైతులు పరిస్థితులు గోరంగా మారింది, అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంజూనాథ్ కౌలు రైతు

గ్రామం కృష్ణ.

వర్షాకాలం సమృద్ధిగా కురుస్తాయి, సేద్యం చేసి నాల్గు రాళ్లు వెనకవేసు కుందాం అనుక్కున్న ఆశాలు ఆడి ఆశాలు అయ్యాయి కౌలు రైతు మంజూనాథ్ లోకల్ గైడ్ తో సోమవారం వాపోయాడు. ఎకరానికి ఇరవై వేలు చొప్పున 20 ఎకరాలు పొలం కౌలుకు తీసుకుని, వంద పాకెట్లు రెండు సార్లు పత్తి విత్తనాలు, పెట్టిన అక్కడక్కడా పత్తి మొలకలు వచ్చియి, లక్షలు ఖర్చులు పెట్టిన, వర్షాలు రాక పత్తి చెట్లు నుండి కాయలు రాలి, అనుకున్నా దిగుబడి రాక ఎకరానికి మూడు క్వింటలు పత్తి దిగుబడి వచ్చిన, చేసిన ఖర్చులు, అప్పులు మిత్తెలు సరిపోనీ స్థితిలో ఉన్నారు.దింతో రాష్ట్రములో వర్షాలు కురువక రైతులు సాగు చేసిన పత్తి పొలాలు వద్దా వ్యవసాయం అధికారులు సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ నివేదిక అందచేసిన ప్రభుత్వం కరువు జిల్లా మండలంగా ప్రకటించిన నేటికీ పల్లెలో సాగు చేసిన పత్తి రైతులు, కోలు రైతులు పంటల నష్టం సహాయం అందించక నిర్లక్ష్యం వైఖరి విడాలని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పత్తి సాగు చేసిన వ్యవసాయ సాగు రైతులకు నష్టం పరిహారం ఇవ్వాలని కోరారు.

డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

ప్రజల సమస్యలను నేరుగా విని, సత్వర పరిష్కారం చూపడమే డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట నవంబర్ 17 : జిల్లా ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరి ష్కారం పొందేలా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఫోన్ ద్వారా ఎస్పీని నేరుగా సంప్రదించి తమ సమస్య లు, ఫిర్యాదులు, సూచన లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మొత్తం 24 ఫోన్ కాల్స్ వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో యువత మద్యా నికి బానిస అవుతున్నా రని, గ్రామాల్లో బెల్ట్ షాపు లను నియంత్రించి పూర్తిగా మూసివేయాలని కోరారు. యువకులు అర్ధరాత్రి వరకు బయట తిరుగుతున్నారని, వైన్ షాపుల నుంచి బెల్ట్ షాపులకు జిప్ వాహనాల ద్వారా మద్యం తరలిస్తు న్నారని ఫిర్యాదు చేశారు. రాత్రి వేళల్లో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపేట పట్టణంలో క్రాకర్స్ దుకాణాలను ఒకే ప్రాంతంలో ఏర్పాటు చేయ డం మంచి నిర్ణయమని, వచ్చే ఏడాది కూడా ఈ విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరా రు. అయితే అక్కడ మున్సి పల్ అధికారులు విధిస్తున్న ఆంక్షలపై కూడా తమ అభిప్రాయాలను తెలియ జేశారు. అలాగే పట్టణంలో ని అంబేద్కర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేస్తు న్న ఆటో స్టాండ్ కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాల ని కోరారు.పోలీస్ కానిస్టే బుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇండోర్ శిక్షణతో పాటు అవుట్‌డోర్ ఫిజికల్ కోచింగ్ కూడా అం దించాలని పలువురు అభ్య ర్థులు విజ్ఞప్తి చేశారు. అదేవి ధంగా భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు, సైబర్ నేరాల ద్వారా డబ్బు లు కోల్పోయిన బాధితులు తమ నగదును తిరిగి రిక వరీ చేయాలని కోరుతూ ఫిర్యాదులు చేశారు. ప్రజలు తెలియజేసిన ప్రతి సమస్యను జిల్లా ఎస్పీ స్వయంగా నమోదు చేసుకొని, సంబంధిత పోలీస్ అధికారులకు మెమోలు జారీ చేస్తూ వెంటనే విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించే లా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని, ప్రజలకు న్యాయం చేయడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ఎలాంటి సమస్య ఎదురైనా ప్రజలు భయపడకుండా పోలీసు లను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువ కావడానికి, వారి సమస్యలను నేరుగా తెలుసుకొని సత్వర పరిష్కారం చూపడానికి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఎస్పీ తో పాటు ఎస్ బి ఎస్పై భాగ్యలక్ష్మి రెడ్డి,డిసిఆర్ బీఐ ఎస్ఐ బాలరాజు, కమ్యూనికేషన్ ఎస్ఐ పవన్ పాల్గొన్నారు.

అంకెన్ పల్లి, దాదన్‌పల్లి గ్రామాల ఆర్ ఆర్ కేంద్రాల ఏర్పాటుకు భూసేకరణ

భూములు కోల్పోతున్న రైతుల అవార్డు విచారణ



నారాయణపేట నవంబర్ 17: నారాయణపేట జిల్లా, మక్తల్ మండల పరిధిలోని అనుగొండ గ్రామ శివారులో అంకెన్ పల్లి, దాదన్‌పల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితుల కోసం పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం భూములు కోల్పోతున్న రైతులతో అవార్డు విచారణ నిర్వహించారు.ఈ రెండు గ్రామాలకు సంబంధించి అంకెన్ పల్లి గ్రామానికి 67.19 గుంటలు, దాదన్ పల్లి గ్రామానికి 60.05 గుంటల భూమిని సేకరిం చేందుకు ప్రిలిమినరీ డిక్లరేషన్ ను అక్టోబర్ 28 తేదీన జారీ చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో, భూసేకరణకు సంబంధిం చిన భూముల వివరాలు, రెవెన్యూ రికార్డులు, హక్కు పత్రాలు, రైతుల అభ్యంత రాలు పరిహారం చెల్లింపు నకు సంబంధించిన ఇతర అంశాలను పరిశీలించేం దుకు ఇరు గ్రామాలకు చెందిన భూములు కోల్పో తున్న రైతులతో అవార్డు విచారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలు, అవసరమైన పత్రాలు అభ్యంతరాలను అధికారు లకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అంకెనపల్లి గ్రామ సర్పంచ్ రాజమ్మ, దాదన్‌పల్లి గ్రామ సర్పంచ్ పరిగి శివారెడ్డి, గ్రామస్థులు గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, ఆయా గ్రామాల ప్రజాప్రతి నిధులు, గ్రామ పెద్దలు భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు. భూసేకరణ ప్రక్రియను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన భూమి యజమానులకు న్యాయబద్ధమైన పరిహారం అందించేలా తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) తెలిపారు. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) ఆర్ ఎల్ ఐ ఎస్ పియూనిట్--×, మక్తల్ నారాయణపేటలో ఏర్పాటు చేశారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎంపిక



నారాయణపేట నవంబర్ 17: మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచనల మేరకుకాంగ్రెస్ మాగనూర్ మండలఅధ్యక్షులు శివరాం రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ గౌడ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దండు ఆనంద్ మార్కెట్ డైరెక్టర్ శంకర్ లింగం ఎక్స్ ఎంపిటిసి మౌలాలి రమేష్ వర్కూర్ గ్రామ ముఖ్యమైన కాంగ్రెస్ నాయకుల సమక్షంలో మంగళవారం మాగనూరు మండలంలోని వర్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ కమిటీ ఎస్సీ సెల్ కమిటీ మైనారిటీ సెల్ కమిటీ మహిళా విభాగం లలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వర్కూర్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులుగా బైని రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వై ఆంజనేయులు,బీసీ సెల్ అధ్యక్షులుగా మోనమొల్ల ఆశప్ప,ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎస్ శివ, మైనారిటీ సెల్ అధ్యక్షు లుగా ఎండి అజీమ్ పాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: భంకపల్లి రాంరెడ్డి

అర్హులకు అందని పింఛన్లు
ఇవ్వకపోతేమున్సిపాలిటీ వద్ద ధర్నా చేస్తాం.

కౌన్సిలర్ కాకర్లనారాయణమ్మ



నారాయణపేట నవంబర్ 17: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హత కలిగిన లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసం అని మూడో వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ ప్రశ్నించా రు. మంగళవారం ఆమె నివాసంలో లబ్ధిదారులతో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అర్హత కలిగిన వితంతువులను పింఛన్ మంజూరు చేయ డంలో అధికారులు ఎందు కు జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. మూడవ వార్డులో వితంతువులు చేనేత కార్మికులు ఒంటరి మహిళల అర్హత కలిగిన లబ్ధిదారులతో దరఖాస్తుల ను సమర్పించిన కూడా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం చేయడం తగద న్నారు. మూడో వార్డుకు చెందిన వెంకటమ్మ గత మూడు సంవత్సరాల క్రితం భర్త మృతి చెందడంతో ఆమెకు పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకోగా ఇంతవరకు కూడా ఆమెకు పింఛన్ ఇవ్వడంలో మున్సిపల్ అధికారుల పనితీరు పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లలిత యాదమ్మ ల దరఖా స్తులను కూడా అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నారని అదేవిధంగా వికలాంగుడైన రక్షితను కూడా సదరశీ సర్టిఫికెట్ ఉన్నా కూడా ఆ లబ్ధిదారు నికి పింఛన్ మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. వార్డులో మొత్తం 38 మంది అర్హత కలిగిన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా అందులో 24 మందికే మంజూరు చేయడం జరిగిందని మిగతా 12 మంది అర్హత కలిగిన లబ్ధిదారులకు పింఛన్లు ఎందుకు మంజూరు చేయలేదన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ లబ్ధిదారులకు పింఛన్లు ఎందుకు మంజూ రు చేయడం లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ప్రతి ఇంటిలో ఇద్దరికీ పింఛన్లు మంజూరు చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ ఇంట్లో భర్త చనిపోయిన కూడా వితం తువుకు పింఛన్ మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింద న్నారు.అర్హులందరికీ పింఛ న్లు మంజూరు చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో వెంకటమ్మ లలిత యాదమ్మ లతో పాటు తదితరులు పాల్గొ న్నారు.

మానవత్వంతో నీళ్లిస్తే.. నా బోరునే కబ్జా చేయాలని చూస్తున్నారు!

సర్పంచ్ గీతా రాములుపై భూ యజమాని ఎండి ఖదీర్ తీవ్ర ఆరోపణలు

కోర్టు ఆర్డర్‌ను ధిక్కరించి సర్వే నెం. 289లోని భూమిలో దౌర్జన్యం చేశారని ఆవేదన

పత్రికల్లో వచ్చిన వార్తలన్నీ అవాస్తవం.. చట్టపరంగా ఎదుర్కొంటానని స్పష్టీకరణ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 17 (లోకల్ గైడ్) : గత కొన్ని సంవత్సరాలుగా తన సొంత భూమిలోని బోరు నుండి గ్రామ ప్రజల తాగునీటి అవసరాల కోసం మంచినీరు అందించినందుకు, ఇప్పుడు గ్రామ సర్పంచ్ బింగి గీతా రాములు తనపైనే దౌర్జన్యానికి దిగుతున్నారని భూ యజమాని ఎండి ఖదీర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పాడు గ్రామంలో బోరు వివాదానికి సంబంధించి ఇటీవల పత్రికల్లో తనపై వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవమని, అవి రాజకీయ దురుద్దేశంతో కూడినవని ఆయన ఖండించారు... ఈ సందర్భంగా ఎండి ఖదీర్ మాట్లాడుతూ... వివాదాస్పదంగా చిత్రీకరిస్తున్న సర్వే నెంబర్ 289లోని భూమి పూర్తిగా తన సొంత పట్టా భూమి అని స్పష్టం చేశారు. పదేళ్ల క్రితం తన సొంత ఖర్చులతో, వ్యవసాయ అవసరాల కోసం ఆ బోరును వేయించుకున్నానని, దానికి ప్రభుత్వ నిధులతో గానీ, గ్రామ పంచాయతీ నిధులతో గానీ ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. కేవలం మానవతా దృక్పథంతో, ఊరి ప్రజలకు నీటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతోనే గతంలో తన బోరు నుండి గ్రామానికి నీటిని అందించానని గుర్తుచేశారు. అయితే, మంచితనాన్ని ఆసరాగా చేసుకుని ఇప్పుడు ఆ బోరు తమదేనంటూ కబ్జా చేసే ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గీతా రాములు పట్ల తాను దురుసుగా ప్రవర్తించానని, చేతులు పట్టి నలిపేశానని చెబుతున్న మాటల్లో ఏమాత్రం నిజం లేదని ఖదీర్ కొట్టిపారేశారు. తన సొంత ఆస్తిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే, తనపై సానుభూతి డ్రామాలు ఆడుతూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలోనూ ఇలాంటి వివాదం తలెత్తినప్పుడు తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించానని, ప్రస్తుతం కోర్టు ఆర్డర్‌ను సైతం ధిక్కరిస్తూ సర్వే నెంబర్ 289లోని తన భూమిలోకి అక్రమంగా చొరబడి కడీలు విరగ్గొట్టి, బోరును ధ్వంసం చేసి తనను బెదిరించారని ఆరోపించారు. తన వద్ద భూమికి సంబంధించిన అన్ని పక్కా ఆధారాలు ఉన్నాయని, నిజానిజాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు ప్రచురించడం తగదని అన్నారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్న వారిపై, తన భూమిలో దౌర్జన్యానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

కేంద్ర విద్యాలయ పనులను పరిశీలించిన బీజేపీ నేతలు



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 17 : మహబూబాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కేంద్ర విద్యాలయ పాఠశాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.18 కోట్ల 50 లక్షల నిధులు విడుదల చేసింది. అదేవిధంగా నిర్మాణం కోసం సుమారు 6 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే ఇంతటి ప్రాధాన్యత కలిగిన కేంద్ర విద్యాలయం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రారంభానికి నోచుకోకపోవడంతో, పాఠశాల నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకునేందుకు బీజేపీ జిల్లా నాయకులు నిర్మాణ స్థలాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని, పురోగతిని పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కోట్లాది రూపాయలు కేటాయించిన నేపథ్యంలో, నిర్మాణ పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పాఠశాలను ప్రారంభించాలని కోరారు.మహబూబాబాద్ ప్రాంతంలోని పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్య అందుబాటులోకి రావాలంటే కేంద్ర విద్యాలయం త్వరితగతిన అందుబాటులోకి రావడం అవసరమని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పనుల పురోగతిపై స్పష్టమైన వివరాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్‌గా ఏకగ్రీవ ఎన్నిక..
నాగేశ్వరరావుకు పెన్షనర్ల ఘన సన్మానం



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : భద్రాచలం రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్‌గా, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా పెన్షనర్లు ఘనంగా సన్మానించారు. మంగళవారం భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో సంఘం అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావును శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంఘం అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తమ సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఆయనకు ఈ బాధ్యత దక్కడం పెన్షనర్లందరికీ గర్వకారణమని పేర్కొంటూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లగుల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ వైస్‌చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. రెడ్‌క్రాస్ ద్వారా అందించే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు చంద్ర సుబ్బయ్య చౌదరి, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి. ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షులు మగద హరినాథ్, ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, జి. మురళీకృష్ణ, సూరిశెట్టి కృష్ణ, కృష్ణ, నరసింహారావు (ఐటీడీఏ), మాల్యాద్రి, మొలకల సుబ్రహ్మణ్యం, తోట శ్రీనివాసరావు, కొండలరావు, దుర్గాప్రసాద్, ఎం. కిషన్‌రావు, వరప్రసాద్, చుక్కా రాంబాబు తదితరులు పాల్గొని నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు.

సాదర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక

బాకం సాయి కిరణ్ యాదవ్

సాధర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం నూతన మండల అధ్యక్షులు సాయికిరణ్ యాదవ్.



పెద్దపల్లి జిల్లా నవంబర్17(లోకల్ గైడ్) : సాధర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని, నూతన మండల అధ్యక్షునిగా ఎన్నికైన,సామాజిక సేవకులు, ఆరవ వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ యాదవ్, కు మరో పదవి వరించింది. సుల్తానాబాద్ మండల సాదర్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గ ఎంపికలో, 6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్ యాదవ్ ను మండల అధ్యక్షుడిగా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షు లు గా,బాకం సాయి కిరణ్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా, ఓజ్జ సతీష్ యాదవ్ క్యాషియర్ గా, మాజీ కౌన్సిలర్, కూ కట్ల గోపి యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు, సభ్యులు నూతన కార్యవర్గం పై నమ్మకంతో బాధ్యతలను అప్పగించారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు క్యాషియర్లకు, పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సాదర్ ఉత్సవ కమిటీ ఐక్యతతో, సంప్రదాయాలను కాపాడుతూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పలువురు కోరారు. ఈ సందర్భంగా నూతనంగా,సాధర్ సుల్తానాబాద్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్ భాకం సాయికిరణ్ యాదవ్, మాట్లాడుతూ తనపై నమ్మకంతో కుల పెద్దలంతా ఏకగ్రీవంగా మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించి, ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సాదర్ ఉత్సవాలను నూతన కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా నిర్వహిస్తామని భాకం సాయికిరణ్ యాదవ్ స్పష్టం చేశారు. కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ ఎన్నిక పట్ల పలువురు, సంఘం పెద్దలు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మావోయిస్టు పీఎల్జీఏ బెటాలియన్కు చెందిన 3 డంపులు స్వాధీనం

మావోయిస్టుల రహస్య డంపుల నుంచి 280 బీజీఎల్లు పట్టివేత




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : లొంగిపోయిన మావోయిస్టులు అందించిన విశ్వసనీయ సమాచారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, చర్ల పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన గాలింపు చర్యల్లో సీపీఐ మావోయిస్టు పార్టీ పీఎల్జీఏ బెటాలియన్కు చెందిన మూడు డంపులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మొత్తం మూడు డంపులను గుర్తించి అందులో 280 బీజీఎల్లను గుర్తించినట్లు తెలిపారు. నవంబర్ 16న లొంగిపోయిన మావోయిస్టులు అందించిన సమాచారంతో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బాంబు నిర్వీర్య బృందం సహకారంతో తెలంగాణ--ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పూజారి కాంకేర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన మూడు రహస్య డంపులను గుర్తించారు. వాటిలో దాచిన 280 బీజీఎల్లను స్వాధీనం చేసుకున్నారు. 2025 సంవత్సరం ప్రారంభంలో పీఎల్జీఏ బెటాలియన్ వికేంద్రీకరణ జరిగిన సమయంలో మొదటి కంపెనీకి చెందిన ఈ సామగ్రిని రహస్యంగా నిల్వ చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. భవిష్యత్తు అవసరాల కోసం మావోయిస్టులు వీటిని దాచిపెట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న లొంగుబాటు, పునరావాస విధానానికి స్పందించి 2024 నుంచి ఇప్పటివరకు వివిధ స్థాయిలకు చెందిన 824 మంది మావోయిస్టు క్యాడర్లు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. లొంగిపోయిన వారికి నగదు రివార్డులతో పాటు గృహ వసతి, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు, ఆరోగ్య భద్రతా కార్డులు, నైపుణ్య శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఇంకా అజ్ఞాతంలో ఉన్న ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతితో పాటు ఇతర మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ పిలుపునిచ్చాయి. అజ్ఞాత జీవితం వీడి సమాజంలోకి వచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరాయి. ఈ ఆపరేషన్లో పాల్గొన్న పోలీసులను అభినందించారు. విలేకరుల సమావేశంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సిరెడ్డి సీఆర్పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

భూపతిపూర్‌లో ఘనంగా చేయూత పింఛన్ల పంపిణీ

అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల ప్రొసీడింగ్స్ అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





మెదక్ నవంబర్ 17 (లోకల్ గైడ్) : నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మెదక్ మండలంలోని భూపతిపూర్ మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్స్‌ను అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వారికి చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అవసరాలను గుర్తించి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, విద్యార్థులకు అల్పాహారం, అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, చేయూత పింఛన్లు వంటి పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవితాల్లో భరోసా కల్పించడమే లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కొత్తగా చేయూత పింఛన్లు మంజూరుకావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీడీవో, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ బెండే రమేష్, మెదక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు యాద గౌడ్, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

33 ఏళ్లుగా నరక యాతన అనుభవిస్తున్నా

నేను నక్సల్స్ బాధితుడి

నక్సల్స్ తూటాలు ఇంకా నాలోనే ఉన్నాయి

నా బిడ్డకు సర్కారు ఉద్యోగమిప్పించండి

నాకు మందులు ఇప్పించండి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కు మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి వినతి



కరీంనగర్ నవంబర్ 17 లోకల్ గైడ్ ప్రతినిధి : "సార్...నేను సర్పంచ్ గా ఉన్న టైంలో పోలీస్ ఇన్ ఫార్మర్ గా పనిచేస్తున్ననే నెపంతో నక్సల్స్ నన్ను పట్టుకుని చేతులు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నాపై కాల్పులు జరిపారు. నా నడుము విరిగింది. నడుము నుండి కింద కాళ్ల వరకు స్పర్శ కోల్పోయి నరక యాతన అనుభవిస్తున్నా. గత 33 ఏళ్లుగా చావలేక బతుకుతున్నా."అంటూ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం నందారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వద్ద గోడు వెళ్లబోసుకున్నాడు. భార్యను వెంట పెట్టుకుని ఆటోలో ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ఆటో నుండి దిగలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన కేంద్ర మంత్రి స్వయంగా ఆఫీస్ నుండి తానే బయటకు వచ్చి ఆటోలోనున్న శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. 33 ఏళ్ల క్రితం నక్సల్స్ జరిపిన కాల్పులు, పెట్టిన చిత్ర హింసల వల్ల పూర్తిగా వికలాంగుడినై మంచానికే పరిమితమయ్యానని వాపోయారు. ఆనాడు నక్సల్స్ జరిపిన కాల్పుల మూలంగా ఇప్పటికీ బుల్లెట్ తనలోనే ఉందని, మల మూత్రాలు కూడా విసర్జించలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం మందులతోనే గడపాలని డాక్టర్లు తేల్చారని, అయితే తన కుంటుబ పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎంఎస్సీ, బీఈడీ చేసిన తన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగమిప్పించడంతోపాటు తాను బతికింత కాలం మందులు ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నూతన

చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ



5 మండలాల్లో 1,741 కుటుంబాలకు సంక్షేమ భరోసా..(లోకల్ గైడ్ 17నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా మండలం సదాశివనగర్ మార్కుల్ స్టేజి సమీపంలో అశోక్ గార్డెన్స్‌లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి, గాంధారి, సదాశివనగర్, రామారెడ్డి, రాజంపేట్ మండలాలలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు అందజేశారు.

మండలాల వారీగా పెన్షన్ల వివరాలు:

1. తాడ్వాయి -- 407 కుటుంబాలకు 2. గాంధారి -- 717 కుటుంబాలకు 3. సదాశివనగర్ -- 475 కుటుంబాలకు4. రామారెడ్డి -- 223 కుటుంబాలకు 5. రాజంపేట్ -- 219 కుటుంబాలకు మొత్తం -- 1,741 లబ్ధిదారుల కుటుంబాలకు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రతి పేద కుటుంబ సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు మరింత చేయూత అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బాలు ను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి

జాతీయ పురస్కారం అందుకోవడం అభినందనీయం

లోకల్ గైడ్ (17నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి గారు శ్రీ రాందాస్ అగర్వాల్ జన్ సేవా సమ్మాన్ జాతీయ పురస్కారం అందుకున్న సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు ను అభినందించి, సన్మానించడం జరిగింది. తల సేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు,ఆపదలో ఉన్నవారికి నిరంతరంగా రక్తాన్ని అందజేయడం అభినందనీయమని సమాజసేవ కార్యక్రమాలలో యువత ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,నమీ ఉల్లా ఖాన్ లు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు పోటల పోటీలు



నారాయణపేట నవంబర్ 17:గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నారాయణపేటలో మంగళవారం విద్యార్థులకు పోటల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో గాయకుడు మహిపాల్ రెడ్డి,లైబ్రేరియన్ లు శిల్ప,రామ్మోహన్, రఘుపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా మంత్రి వాకిటి శ్రీహరి

బాధితుడికి 5 లక్షల ఎల్ ఓ సి అందజేత!



నారాయణపేట నవంబర్ 17: రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి చేతుల మీదుగా,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ సహకారం తో నర్వ మండలంలోని యాంకి గ్రామ నివాసి, గుడిసె చందు వదిన గుడిసె మణెమ్మకు వైద్య చికిత్స కోసం 5 లక్షల ఎల్ ఓ సి మంగళవారం అందజే షారు.ఆపదలో ఉన్న బాధిత కుటుంబానికి అండగా నిలిచి, మెరుగైన వైద్య చికిత్సకు సహకారం అందించిన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి , అలాగే ఈ యల్ ఓ సి మంజూరులో సహకరిం చిన నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ కి, యాంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో యాంకి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ ,వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

మాటల్లో కాదు...

చేతల్లో అభివృద్ధిని చూపిస్తున్న నాయకుడుశ్రీహరి

నారాయణపేట నవంబర్ 17: 6కోట్ల రూపాయలతో 6 కిలోమీటర్ల లంకాల నుండి ఉంద్యాల వరకు బీటీ రోడ్డు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధికి మరో నిదర్శనం అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరీ ఆదేశాల మేరకునర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలోమక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని లంకాల నుండి ఉంద్యాల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణ పను లను ప్రారంభించారు. ప్రజల అవసరాలను గుర్తించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం గా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంద న్నారు.లంకాల నుండి ఉంద్యాల బీటీ రోడ్డు పనుల ప్రారంభం అందుకు మరో ఉదాహరణ అన్నారు. అభివృద్ధి మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరీ లంకాల గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాయకుడు కెఈ రాజు కుమార్తె వివాహ వేడుకలు





హైదరాబాద్, నవంబర్ 15 : ప్రముఖ గాయకులు కెఈ రాజు సునీత దంపతుల కుమార్తె హరిప్రియ వివాహం కడవెరుగు అశోక్ కుమార్ లలిత దంపతుల కుమారుడు అభిషేక్‌తో శంకరమ్మ గార్డెన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖుల సమక్షంలో వివాహ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా శ్రీభవి ప్రాపర్టీస్ అధినేత వెంకటేష్ గౌడ్, సదరన్ గ్లోబల్ ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్ హాజరై నూతన వధూవరులు హరిప్రియ, అభిషేక్‌లను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుక అనంతరం నిర్వహించిన సంగీత కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత గొర్తి చంద్రశేఖర్, వినోద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణి మండల పాఠశాలల్లో ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు!



విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేక సమీక్ష.. బోధనాభ్యసన ప్రక్రియల పరిశీలన ఎఫ్ఎల్ఎన్ అమలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగంపై అధికారుల ఆరా

కారేపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలే లక్ష్యంగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంఓ) పెసర ప్రభాకర్ రెడ్డి విస్తృతంగా పర్యటించి పాఠశాలలను పరిశీలించారు. జిల్లా ఎఫ్ఎల్ఎన్ సెల్ సభ్యులు శ్యామ్లాల్, ప్రవీణ్‌లతో కలిసి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యా బోధన తీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ పర్యటనలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు విశ్వనాథపల్లి, కోమట్లగూడెం, పేరుపల్లి పాఠశాలలతో పాటు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు పేరుపల్లి, బస్వాపురం, సీతారాంపురం, ఉసిరికాయలపల్లి, విశ్వనాథపల్లి, కోమట్లగూడెం పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో జరుగుతున్న బోధనాభ్యసన ప్రక్రియలను, ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న విధానాన్ని అధికారులు నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ దిద్దుబాట్లు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)లో భాగంగా వెనుకబడిన విద్యార్థులకు అందిస్తున్న ప్రత్యేక శిక్షణ, గ్రంథాలయ పీరియడ్ నిర్వహణ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, బోధనలో పాటించాల్సిన జాగ్రత్తలు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, పాఠశాలల విద్యాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై ఉపాధ్యాయులకు అకాడమిక్ గైడెన్స్ అందించారు. అలాగే పాఠశాలల్లో గుర్తించిన అంశాలు, విద్యా ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్‌లో నమోదు చేస్తూ సమీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, నిరంతర పర్యవేక్షణతో బోధనాభ్యసన ఫలితాలను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భువనగిరిలో నూతన మొబైల్ షోరూమ్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి నవంబర్ 17 (లోకల్ గైడ్) : భువనగిరి పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన ప్రమీల మొబైల్ షోరూమ్ ను భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి షోరూమ్ ను ప్రారంభించారు. అనంతరం షోరూమ్ లోని మొబైల్స్ ను పరిశీలించి, యాజమాన్యానికి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ దంపతులను షోరూమ్ యాజమాన్యం శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ... భువనగిరి పట్టణం రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఇలాంటి నూతన వ్యాపారాలు యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాయని అన్నారు. షోరూమ్ యజమాని వ్యాపారంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బోయ లింగస్వామి మాదిగను పరామర్శించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి జిల్లా నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 17 (లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ లో చికిత్స పొందారు. వైద్య చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి నాయకులు స్వగృహంలో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్ర ప్రసాదాన్ని అందజేసి, ఆయనకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మెస్పి జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకులు సందేల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భువనగిరి మండల అధ్యక్షులు సురుపంగ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భువనగిరి పట్టణ అధ్యక్షులు అందే సాయి మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు.

వేసవి విద్యుత్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విద్యుత్ మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలి

డీటీఆర్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్య పెంపు, నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను సత్వరమే పూర్తి చేయాలి

టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్







ఖమ్మం, నవంబర్,17: లోకల్ గైడ్ బ్యూరో : వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, పెరగనున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను ముందుగానే పటిష్టం చేయాలని టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖమ్మం సర్కిల్ పర్యటనలో భాగంగా తొలుత మధిర డివిజన్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమై వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవిలో పెరగనున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల (పీటీఆర్‌లు) సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం మధిర పట్టణంలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులను పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి బోనకల్ మండలం బ్రాహ్మణపల్లిలో నిర్మాణం పూర్తిచేసుకున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. కొత్త సబ్ స్టేషన్ లు రావడం వలన విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. అనంతరం వైరా పట్టణంలో నూతనంగా ప్రతిపాదించిన 33/11 కేవీ శాంతినగర్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని సీఎండీ పరిశీలించారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు, స్థల పరిస్థితులను సమీక్షించి, పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అదే విధంగా వైరా పట్టణంలో నిర్మించనున్న డివిజన్ కార్యాలయం, సబ్ డివిజన్ కార్యాలయం, విద్యుత్ రెవెన్యూ కార్యాలయం (ఈఆర్ఓ) స్థలాలను కూడా పరిశీలించారు. వైరా రోడ్ లో నిర్మించనున్న ఇండోర్ సబ్ స్టేషన్ ను పరిశీలించి, తీసుకోల్సిన చర్యలపై చర్చించి తగిన సూచనలు చేశారు. ఈ పర్యటనలో ఖమ్మం ఆపరేషన్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాస చారి, డి . ఈ ఖమ్మం టౌన్ రామారావు, డి.ఈ మధిర శ్రీనివాస్ , డి.ఈ వైరా రమేష్ , ఏడిఈలు (ఆపరేషన్, కన్స్ట్రక్షన్), వైరా, రూరల్ ఏఈలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

ముందస్తు గుర్తింపుతో క్యాన్సర్‌కు మెరుగైన చికిత్స, ప్రాణాపాయం నుంచి రక్షణ

యశోద క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మాచా కిరణ్ కుమార్



మెదక్, నవంబర్ 17 (లోకల్ గైడ్) : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ముందస్తుగా గుర్తించడం ద్వారా మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉంటుందని యశోద క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ అండ్ హెమటో-అంకాలజిస్ట్ డాక్టర్ మాచా కిరణ్ కుమార్ సూచించారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు నిర్దిష్ట వ్యవధిలో వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.మెదక్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ కేసులపై ఆందోళన పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ముఖ్యంగా పొగాకు, గుట్కా, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని పేర్కొన్నారు.మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించేందుకు మ్యామోగ్రఫీ పరీక్షలు చేయించుకోవాలని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ, గుర్తింపునకు పాప్ స్మియర్ పరీక్షలు ఉపయోగపడతాయని వివరించారు. ముఖ్యంగా 40 సంవత్సరాలు దాటిన మహిళలు వైద్యుల సూచన మేరకు మ్యామోగ్రఫీ పరీక్షలు చేయించుకోవడం మంచిదని తెలిపారు. వయస్సు, కుటుంబ ఆరోగ్య చరిత్ర, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి స్క్రీనింగ్ పరీక్షల సమయాన్ని వైద్యులు నిర్ణయిస్తారని చెప్పారు.క్యాన్సర్ లక్షణాలు బయటపడే వరకు వేచి చూడకుండా ముందస్తు ఆరోగ్య పరీక్షలపై దృష్టి పెట్టాలని సూచించారు. శరీరంలో కనిపించే అసాధారణ మార్పులు, గడ్డలు, దీర్ఘకాలిక నొప్పులు, ఇతర అనుమానాస్పద లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.క్యాన్సర్ అంటే భయపడాల్సిన వ్యాధి కాదని, సరైన సమయంలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే అనేక రకాల క్యాన్సర్లను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉందని డాక్టర్ మాచా కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల్లో క్యాన్సర్‌పై అపోహలు తొలగించి, అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మహిళలు ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.

ఖమ్మం రైల్వే స్టేషన్ పార్కింగ్ కోసం 4,400 స్క్వేర్ యార్డ్ ప్రభుత్వ భూమి కేటాయింపు ...

ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు మార్గం సుగమం చేశాం

రైల్వే శాఖతో చర్చించి 5,500 స్క్వేర్ యార్డ్ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి సాధించాం

రెండు ప్రాంతాల ప్రజల చిరకాల సమస్యల పరిష్కారానికి కృషి చేశాం

భూ బదలాయింపులో సహకరించిన జిల్లా కలెక్టర్ లకు ఎంపీ కృతజ్ఞతలు

రైల్వే భూముల బదలాయింపుపై కలెక్టర్‌తో చర్చించిన ఖమ్మం ఎంపీ





ఖమ్మం, నవంబర్ -17: లోకల్ గైడ్ బ్యూరో : ప్రజల చిరకాల ఆకాంక్ష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైల్వే స్టేషన్ ప్రక్కన భద్రాచలం వెళ్ళే రోడ్డు విస్తరణకు మార్గం సుగమం చేశామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలోని భూమి అప్పగింత కార్యక్రమంలో పాల్గొని కలెక్టరేట్ లో మీడియా ప్రతినిధులతో ఈ అంశంపై ఎంపీ వివరించారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైల్వే స్టేషన్ ప్రక్కన భద్రాచలంకు వెళ్లే రహదారి కేవలం 15 నుంచి 16 అడుగుల వెడల్పు మాత్రమే ఉందని, గత 20 ఏళ్లుగా ఆ రహదారిని విస్తరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఆ రహదారి విస్తరణకు, ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన భూముల బదలాయింపు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు రైల్వే శాఖతో చర్చలు జరిపి భూమి సమస్య పరిష్కారానికి కృషి చేశామని పేర్కొన్నారు.

రైల్వే శాఖతో చర్చించి భూమి సాధించాం:

భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రక్కన భద్రాచలం వెళ్ళే రహదారి విస్తరణకు అవసరమైన భూమిని రైల్వే శాఖ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించేలా ప్రతిపాదనలు రూపొందించామని ఎంపీ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు సర్వే నిర్వహించి 5,500 స్క్వేర్ యార్డ్ రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు అంగీకరించారని వివరించారు. దీనికి బదులుగా ఖమ్మం రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు 4,400 స్క్వేర్ యార్డ్ రాష్ట్ర ప్రభుత్వ భూమిని రైల్వే శాఖకు అప్పగించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని జీవో విడుదల చేసిందని తెలిపారు.

ముఖ్యమంత్రి చొరవతో ప్రక్రియ పూర్తి:

ఈ భూముల బదలాయింపు ప్రక్రియలో ముఖ్యమంత్రి కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చించి, రైల్వే శాఖను ఒప్పించడంలో కీలక చొరవ తీసుకున్నారని ఎంపీ తెలిపారు. ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెంలో 5,500 స్క్వేర్ యార్డ్ రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తయిందని పేర్కొన్నారు.ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెంలో భూమి రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించబడిందని, పంచనామా ప్రక్రియ కూడా పూర్తయిందని తెలిపారు. దీంతో రెండు ప్రాంతాల్లోనూ ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాల కల్పనకు మార్గం సుగమమైందని అన్నారు.

షాపులకు నష్టం కలగకుండా చర్యలు:

ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే శాఖకు అప్పగించే రాష్ట్ర ప్రభుత్వ భూమి విషయంలో అక్కడ ఉన్న షాపులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, భూమి బదలాయింపు ప్రక్రియలో ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రహదారి విస్తరణ కోసం రైల్వే భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు సహకరించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ఎంపీ ధన్యవాదాలు తెలిపారు.ప్రజల చిరకాల సమస్యల పరిష్కారం,ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, రైల్వే శాఖ సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ఎంపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత రైల్వే అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సాహితీ ప్రముఖులకు 'శ్రీ దత్త' జీవన సాఫల్య, సాహిత్య పురస్కారాలు

జె.ఎస్. మూర్తి (విహారి), డా. శ్రీరంగారాచార్య, ఆచార్య టి. గౌరీశంకర్‌లకు పురస్కార ప్రదానం

16 ఏళ్లుగా సాహిత్య, సాంస్కృతిక రంగాలకు శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ విశిష్ట సేవలు





కుత్బుల్లాపూర్ నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి) : తెలుగు సాహిత్య, సాంస్కృతిక రంగాలకు విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు గుర్తింపు, గౌరవం అందించాలనే లక్ష్యంతో శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ (రిజిస్ట్రేషన్ నెం. 811/2011) ఆధ్వర్యంలో 'జీవన సాఫల్య', 'సాహిత్య' పురస్కార ప్రదానోత్సవం నవంబర్ 15న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు జె.ఎస్. మూర్తి (విహారి), డా. శ్రీరంగారాచార్యలకు శ్రీ కామరాజుగడ్డ బాబురావు, సీతారావమ్మ గిరిజ జీవన సాఫల్య 9, 10వ పురస్కారాలను ప్రదానం చేశారు. అదేవిధంగా మల్యాల వియ్యరాజు, మల్యాల దత్తమ్మ 8వ సాహిత్య పురస్కారాన్ని ప్రముఖ విద్యావేత్త, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్‌కు అందజేశారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సాహిత్య అకాడమీ చైర్మన్ డా. జూలూరి గౌరీశంకర్ హాజరుకాగా, వంశీ సంస్థల వ్యవస్థాపకులు డా. వంశీ రామరాజు సభాధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్ సభను ప్రారంభించారు. ప్రముఖ సాహితీవేత్త శ్రీ సుధామ, హార్టికల్చర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ దోనేపూడి చక్రపాణి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. 16 ఏళ్లుగా సాహితీ సేవలో వాసవదత్త రమణశ్రీ దత్త సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యదర్శి, కథా, నవలా, నాటక రచయిత్రి, టీవీ పరిచయకర్త, ఆకాశవాణి గ్రేడెడ్ కళాకారిణి కామరాజుగడ్డ వాసవదత్త రమణ సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట గుర్తింపు పొందారు. గత 16 ఏళ్లుగా తన భర్త, సంస్థ అధ్యక్షుడు శ్రీ కామరాజుగడ్డ రమణతో కలిసి సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రముఖ రచయితలు, కళాకారులు, రంగస్థల ప్రముఖులను పురస్కారాలతో సత్కరిస్తున్నారు.వాసవదత్త రమణ ఇప్పటివరకు 170కి పైగా కథలు, రెండు నవలలు రచించడంతో పాటు పది పుస్తకాలను ప్రచురించారు. వీరి రచనల్లో 'ఒంటరి నక్షత్రం', 'వెలుగురేఖలు', 'స్వాగతం', 'అంతరాలు', 'పాశం', 'వీడ్కోలు' కథా సంపుటాలు, 'సంధ్యారాగం', 'లక్ష్యం' నవలలు ప్రముఖమైనవి. వీరి కథలు తమిళం, ఆంగ్ల భాషల్లోకి అనువాదమయ్యాయి. వీరి సాహిత్య రచనలపై పరిశోధన చేసిన పరిశోధక విద్యార్థికి నాగార్జున విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ ప్రదానం చేయడం విశేషం ఎన్నో పురస్కారాలు.. మరెన్నో సేవలువాసవదత్త రమణ సాహిత్య సేవలకు పలు ప్రతిష్టాత్మక పురస్కారాలు లభించాయి. ప్రముఖ కవి డా. సి. నారాయణరెడ్డి చేతుల మీదుగా 'వెలుగురేఖలు' కథా సంపుటికి ఆరాధన సంస్థ తరఫున సత్కారం అందుకున్నారు. సచ్చితానంద కళాపీఠం నుంచి ఉగాది పురస్కారం, లేఖిని సంస్థ నుంచి 'యద్దనపూడి సులోచనారాణి స్మారక పురస్కారం' అందుకున్నారు. వైఎస్ఆర్ సంస్థ 'ఉత్తమ రచయిత్రి', 'రచనా శిల్పి' బిరుదులతో గౌరవించింది. వంశీ సంస్థ నుంచి 'వాసిరెడ్డి సీతాదేవి కామధేను ఉగాది సాహిత్య పురస్కారం' అందుకున్నారు.1986 నుంచి టెలివిజన్ రంగంతో అనుబంధం కలిగిన ఆమె ఇంటర్వ్యూయర్, వ్యాఖ్యాత, రచయిత్రి, నాటక రచయిత్రిగా 200కు పైగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దూరదర్శన్ హైదరాబాద్ కేంద్రం ద్వారా 'కనువిప్పు', 'కలిసిన మనసులు' అనే గంట నిడివి నాటకాలు ప్రసారమయ్యాయి. ఆకాశవాణితో నాలుగు దశాబ్దాలుగా అనుబంధం కొనసాగిస్తూ సామాజిక, మహిళా, చారిత్రక, వైజ్ఞానిక, బాలల కార్యక్రమాలు, నాటకాల రచన, ప్రసారాల్లో భాగస్వాములవుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ బెవరేజెస్ కార్పొరేషన్‌లోని ఆబ్కారీ భవన్‌లో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే సాహిత్య, సాంస్కృతిక రంగాలకు సేవలందించడం విశేషం.సాహిత్యాన్ని ప్రోత్సహించడం, ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు కృషి చేయడం లక్ష్యంగా శ్రీ దత్త సాంస్కృతిక సంస్థ తన కార్యక్రమాలను కొనసాగిస్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

కామారెడ్డి జిల్లా గ్రంథాలయచేర్మెన్ మద్ది చంద్రకాంతరెడ్డి ఎల్లారెడ్డిఏ మ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కాలసాడు..



(లోకల్ గైడ్17కామారెడ్డి టౌన్) : కామారెడ్డిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మదన్ మోహన్ రావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లాలోని వివిధ మండల గ్రంథాలయాలు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు గారు గ్రంథాలయాల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి, పాఠకులకు మెరుగైన సేవలు అందించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ రావు గారికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మద్ది చంద్రకాంత్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

బొక్కల తండాకు విద్యుత్ వెలుగులు..
ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవ!

25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు.. లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు



కారేపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్) : సింగరేణి మండలం భజ్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని బొక్కల తండా ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేకంగా స్పందించారు. గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఇచ్చిన ఆదేశాలతో విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి మంగళవారం గ్రామంలో 25 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. కొంతకాలంగా తక్కువ విద్యుత్ వోల్టేజీతో ఇళ్లలో విద్యుత్ పరికరాలు సరిగా పనిచేయక గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన విద్యుత్ శాఖ అధికారులకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దీంతో అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడే అవకాశం ఏర్పడింది. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను గుర్తించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చూపిన చొరవపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాప్రతినిధుల చొరవ చూపితే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భజ్య తండా గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు, అజ్మీర నారాయణ, విద్యుత్ శాఖ ఏఈ శ్రీశైలం, లైన్‌మెన్ మహమ్మద్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోసం అశ్వారావుపేట రెవెన్యూ ఉద్యోగుల నిరసన గళం

ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్





లోకల్ గైడ్ : అశ్వారావుపేట : తెలంగాణ రాష్ట్రంలో కంటతడి పెట్టిస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ ఉద్యోగులు నల్ల గజ్జలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ?భోజన విరామ సమయంలో కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆందోళన అనంతరం తహశీల్దార్ దాసరి కిషోర్‌కు ఉద్యోగ సంఘం నేతలు వినతిపత్రం సమర్పించారు. ?ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు సి.హెచ్.వి. రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల వేళ అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన నాయకులు, నేడు ఉద్యోగుల సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని, ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీలన్నీ బుట్టదాఖలయ్యాయని ఆయన విమర్శించారు. ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు, భద్రత కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ?ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు మరియు సిబ్బంది వీరయ్య, తిరుపతిరావు, హరీష్ రావు, సంపత్, రామారావు, వెంకటేశ్వరరావు, మోహన్ బాబు, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్





తల్లాడ : లోకల్ గైడ్ : పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ స్టేషన్ నిర్వహణ, స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది పనితీరును పరిశీలించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేర నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సెక్టర్ అధికారులు, పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్స్ లో వస్తున్న అధునాతన పద్ధతులను అందిపుచ్చుకోవాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్లలో డేటా నమోదు, దర్యాప్తు ప్రక్రియలో పారదర్శకత, సాంకేతికతను మెరుగుపరచడంలో ఈ వ్యవస్థ అత్యంత కీలకమని స్పష్టం చేశారు.జిల్లాలో వివిధ రకాల నేరాలకు పాల్పడుతున్న వారిని కనిపెట్టేందుకు ఈ ప్రాజెక్టులో నూతన పద్ధతులు ప్రవేశపెడుతున్నారని , వాటిపై పరిణితి సాధించాలని సూచించారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టును సమర్థవంతంగా ఉపయోగించాలని..... తద్వారా క్రింది స్థాయి సిబ్బంది మరింత మెరుగ్గా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రాజెక్టులో భాగంగా ఈ-సమన్స్, ఈ-సాక్ష్యా వంటి వాటిని విస్తృతంగా ఉపయోగించాలని వివరించారు. రౌడీ షీటర్ల ను కౌన్సిలింగ్ చేయాలని, అదేవిదంగా నిఘా పెట్టాలని ఆదేశించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి....

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యం

నవంబర్ 19 నుండి నెల రోజుల పాటు ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక క్యాంపులు

ప్రతి క్యాంపులో ఐదు కౌంటర్లు, హెల్ప్ డెస్క్, 200 మంది వేచి ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు

రేషన్ కార్డు లేని కుటుంబాల నమోదు కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

ప్రతి రోజు సాయంత్రం 4.30 గంటల వరకు నమోదు వివరాల నివేదిక అందించాలి

డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, నవంబర్ - 17: లోకల్ గైడ్ బ్యూరో :ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు ఖమ్మం జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. టి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అర్హులైన కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కుటుంబంలోని సంపాదించే సభ్యునికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నదని తెలిపారు.నవంబర్ 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ పథకాన్ని జిల్లాలో ప్రతి కుటుంబానికి వర్తింపజేసే లక్ష్యంతో అధికారులు పకడ్బందీ ప్రణాళికతో పనిచేయాలని ఆదేశించారు.

నెల రోజుల పాటు ప్రత్యేక క్యాంపుల నిర్వహణ:

నవంబర్ 19న పథకాన్ని ప్రారంభించిన అనంతరం నెల రోజుల పాటు జిల్లాలోని ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి జనావాసం పరిధిలో క్యాంపు వారం రోజుల పాటు కొనసాగేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నెల రోజుల వ్యవధిలో ప్రతి బృందం కనీసం నాలుగు క్యాంపులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి జనావాసానికి క్యాంపు అందేలా అవసరమైన సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జనావాసాల వారీగా క్యాంపుల షెడ్యూల్ రూపొందించాలని, క్యాంపుల ఏర్పాటుపై ముందస్తుగా టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామం, పట్టణ వార్డులో క్యాంపు నిర్వహించే తేదీలు, ప్రదేశాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని తెలిపారు.

క్యాంపుల్లో అవసరమైన సౌకర్యాలు, కౌంటర్లు:

ప్రతి క్యాంపులో తప్పనిసరిగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. క్యాంపులకు వచ్చే సుమారు 200 మంది ప్రజలు వేచి ఉండేందుకు సరిపడా సౌకర్యాలు కల్పించాలని, దరఖాస్తుల స్వీకరణకు ప్రతి క్యాంపులో ఐదు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలు నమోదు చేసేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, ఆధార్ ధృవీకరణ, నామినీ వివరాల నమోదు ప్రక్రియలను సులభతరం చేయాలని సూచించారు.వృద్ధులు, దివ్యాంగులు, బలహీన వర్గాలకు చెందిన వారికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక సహాయం అందించాలని పేర్కొన్నారు. ప్రతి క్యాంపులో త్రాగునీరు, కుర్చీలు, విద్యుత్, ఇంటర్నెట్, ప్రింటర్, పవర్ బ్యాకప్ వంటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

కంప్యూటర్లు, సాంకేతిక పరికరాల ఏర్పాటు:

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపుల నిర్వహణకు అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, ప్రింటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, ఇతర పరికరాలను కూడా క్యాంపుల నిర్వహణకు వినియోగించుకోవాలని సూచించారు.క్యాంపుల నిర్వహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. సాంకేతిక పరికరాల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల నమోదు ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

నమోదు పురోగతిపై రోజువారీ నివేదికలు:

ప్రతి రోజు క్యాంపుల్లో నమోదైన దరఖాస్తుల వివరాలను సేకరించి సమీక్షించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 4.30 గంటల వరకు ఆ రోజు నమోదు చేసిన దరఖాస్తుల వివరాలతో కూడిన నివేదికను తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు.క్యాంపుల వారీగా నమోదైన కుటుంబాలు, స్వీకరించిన దరఖాస్తులు, అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సవరణలు అవసరమైన దరఖాస్తుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోజు పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

పథకం అర్హతలు, బీమా వివరాలు:

ఈ పథకం క్రింద ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబంలోని సంపాదించే సభ్యుని వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని వివరించారు.ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలు కూడా ఈ పథకంలో కొత్తగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అటువంటి కుటుంబాలు ఖాళీ దరఖాస్తు ఫారం తీసుకుని వివరాలు నింపి, బీమాదారుని ఆధార్ కార్డు ప్రతిని జతచేసి సమర్పించాలని పేర్కొన్నారు. 'ఖీజ లేదు' అనే ఆప్షన్‌ను ఎంపిక చేసి, ఆధార్ ఓటీపీ ద్వారా ధృవీకరణ అనంతరం కుటుంబ సభ్యులు, బీమాదారుడు, నామినీ వివరాలు నమోదు చేసి రసీదు పొందవచ్చని వివరించారు.

అవసరమైన పత్రాలు, నామినీ వివరాలు:


నమోదు సమయంలో బీమాదారుని ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు (ఉంటే), మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. బీమాదారుడు నామినీ వివరాలను నమోదు చేసే సమయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు.


ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి:

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల్లో డప్పు చాటింపు ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వార్డు సభ్యుల సహకారంతో ప్రతి ఇంటికి పథకం వివరాలు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్రికలు, టెలివిజన్, సోషల్ మీడియా, పోస్టర్లు, కరపత్రాలు, ఆడియో, వీడియో సందేశాల ద్వారా పథకం లక్ష్యం, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా, డేటా అందుబాటులో లేదనే కారణంతో ఏ ఒక్క అర్హుడినీ క్యాంపు నుంచి వెనక్కి పంపించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహార భద్రత కార్డు లేని కుటుంబాలకు కూడా కొత్తగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని, ప్రతి దరఖాస్తుదారునికి అవసరమైన సహాయం అందించాలని తెలిపారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేసి పథకం విజయవంతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం క్యాంపులను పక్కా ప్రణాళికతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌లు, ట్యాబ్‌లను క్యాంపుల నిర్వహణ కోసం వినియోగించుకోవాలని తెలిపారు.ప్రతి క్యాంపు బృందంలో కంప్యూటర్ ఆపరేటర్, సూపర్‌వైజర్, టెక్నికల్ అసిస్టెంట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పథకం మార్గదర్శకాలు, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాల వివరాలపై క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి సందేహాలు, ఇబ్బందులు ఎదురైనా వెంటనే పరిష్కరించేలా హెల్ప్ డెస్క్ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రతి అర్హులైన కుటుంబం పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చేయూత నూతన పెన్షన్ మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 17 (లోకల్ గైడ్): చౌటుప్పల్ మండలం దామెర లోని బాలాజీ వేడుకల మందిరం లో జరిగిన నూతన చేయూత పెన్షన్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం లోని ,యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ, నారాయణపూర్ మండలాలలో చేయూత పింఛన్ కి ఎంపికైన 2418 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు... చౌటుప్పల్ మున్సిపాలిటీలో 531 మంది లబ్ధిదారులు, చౌటుప్పల్ మండలంలో 970 మంది లబ్ధిదారులు, నారాయణపూర్ మండలంలో 917 మంది లబ్ధిదారులు చేయూత పెన్షన్ మంజూరి పత్రాలను అందుకున్నారు.. పెన్షన్ అందుకున్న వారిలో ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు ఉన్నారు....

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కామెంట్స్....

వేయికళ్లతో ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న శుభదినం ఈరోజు వచ్చింది 10 సంవత్సరాల క్రితం ఎప్పుడో ఇచ్చారు ఆ తర్వాత కొత్త పింఛన్లు రాలేదు వేల మంది తల్లులు ఎదురుచూసిన క్షణం ఇది కేవలం మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా కొన్ని పింఛన్లు వచ్చాయి ఒంటరి మహిళలు వితంతువులు వికలాంగులు చేనేత గీత కార్మికులకు పింఛన్ ఇవ్వడం చాలా మంచి నిర్ణయం వీరితోపాటు వృద్ధులకు కూడా ఇస్తే బాగుండేది వృద్ధాప్య పింఛన్లు కూడా ప్రభుత్వం త్వరలోనే ఇవ్వాలని కోరుతున్నా ఈ ప్రభుత్వం ఈ విషయంలో కట్టుబడి ఉంది వృద్ధాప్య పింఛన్ల విషయం ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తా రాబోయే కాలంలో వృద్ధాప్య పింఛన్లు ఇస్తాం పింఛను పెంచే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి,, మీ తరపున నేను కొట్లాడుతా ప్రభుత్వ ఉన్నది పెట్టుబడిదారుల కోసం కాదు కాంట్రాక్టుల కోసం కాదు ఈ ప్రభుత్వం పని చేయాల్సింది పేదల కోసం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద వాళ్లకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది త్యాగాల పునాదుల మీద అనుకున్న స్థాయిలో పేద వాళ్లకు న్యాయం జరగలేదన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి గారు, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్, నారాయణపూర్, చౌటుప్పల్ మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు సెక్రటరీలు, చౌటుప్పల్ మున్సిపాలిటీ చోటుప్పల్ నారాయణపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఎస్ గాంధారి విద్యార్థుల ఘన విజయాలు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థి, ఉపాధ్యాయ బృందం...



(లోకల్ గైడ్ 17కామారెడ్డి టౌన్) : కామారెడ్డిజిల్లా ఈఎంఆర్ఎస్ గాంధారి పాఠశాల విద్యార్థులు సాధించిన విశేష విజయాలు సంస్థకు గర్వకారణంగా నిలిచాయి. పాఠశాలకు చెందిన విద్యార్థి కె. నవీన్ నీట్-2026 పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాల, సిద్ధిపేటలో ప్రవేశం పొందగా, ఎల్. సంతోష్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఈఎంఆర్ఎస్ సైన్స్ విభాగంలో టాపర్‌గా నిలిచి ప్రతిభ చాటుకున్నారు. వీరిద్దరూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసే అరుదైన అవకాశాన్ని కూడా దక్కించుకున్నారు. ఈ నేపథ్యంలో కె. నవీన్, డీసీఓ కామారెడ్డి శ్రీనివాస్ స్వామి, గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ అమర్ సింగ్, ఈఎంఆర్ఎస్ గాంధారి ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్, టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గోపాల్ మండల్, ఈఎంఆర్ఎస్ గాంధారి ఎస్ఎస్ఏ ఎం. రవి తదితరులు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి విద్యార్థుల విజయాలను వివరించారు. విద్యార్థుల ప్రతిభను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ, కె. నవీన్ నీట్‌లో అర్హత సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రవేశం పొందడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే ఎల్. సంతోష్ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కొనియాడారు. గిరిజన విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సమగ్ర వికాసానికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని, అవసరమైన అన్ని విధాలుగా తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థుల ఈ విజయాలు వారి కృషి, పట్టుదలతో పాటు ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, పాఠశాల యాజమాన్యం సహకారం మరియు జిల్లా అధికారుల ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఈ విజయాలు ఇతర గిరిజన విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధిని అందిస్తూ మరిన్ని విజయాలు సాధించే దిశగా ఈఎంఆర్ఎస్ గాంధారి నిరంతరం కృషి చేస్తోందనీ తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెంచెళ్ళె

వానాకాలం (ఖరీఫ్) 2026-27 ధాన్యం
కొనుగోళ్లపై సమీక్ష సమావేశం



లోకల్ గైడ్ 17కామారెడ్డి టౌన్ : వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై గౌరవ జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సకాలంలో పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని, కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌర సరఫరాల అధికారి (ణజూూ), జిల్లా మేనేజర్ (ఎ+ూజూజూ) స్టేట్ వారేహౌజ్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు కరువు బత్యం15 కిలోల బియ్యం
14 రకాల సరుకులు ప్రభుత్వమే సప్లై చేయాలి....

ఉపాధికూలీలకు కొలతలతో, సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు చెల్లించాలి..

ప్రభుత్వ హామీల వైఫల్యంపై ఈనెల 26 చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయండి

కేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య..

జిల్లా అధ్యక్షులు జే అంజయ్య...



లోకల్ గైడ్ న్యూస్ 17 కొందుర్గ్ : రంగారెడ్డి జిలా షాబాద్ మండల కేంద్రంలోనీ ముదిరాజ్ భవన్ లో మంగళ వారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల డివిజన్ స్థాయి సమావేశం నక్కలి జంగయ్య, అధ్యక్షతన నిర్వహించారు,, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటు వంటి బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఏలినివో ప్రభావం వల్ల వర్షాలు సరైన సమయంలో పడక వేసిన పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయి వ్యవసాయ బోరులోని నీళ్లు అడుగంటి పోవడం వలన అక్కడక్కడ ఒరిస్సేనులు కూడా ఎండిపోయిన పరిస్థితి ఉందని భవిష్యత్తులో తాగునీటి కొరత వచ్చే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఈ కరువు పరిస్థితుల దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని పంటలు పండక నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,వ్యవసాయ.కార్మికులకు కరువు బత్యం క్రింద ఒక్కరికి 15 కిలోల బియ్యం 14 రకాల నిత్యవసర వస్తువులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేయాలని మహిళలకు 2500, ఉపాధి కూలీలకు సంవత్సరానికి12000 ఇస్తామని ఇవ్వటం లేదని ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు 4000 వికలాంగులకు 6000 ఇవ్వలన్నారు ఈసమస్యలపై ఈనెల 26న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పనులు కల్పించి రోజు కూలీ700 ఇవ్వాలనారు పెండింగ్ బిల్లులను వెంటనే ఇవ్వాలని ఈ కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని గ్రామాలనిటిలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నూతన డివిజన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా స్వరూప ఉపాధ్యక్షులుగా పి సుధీర్ కే గోపాల్ ప్రధాన కార్యదర్శి నక్కలి జంగయ్య సాహయకార్యదర్శులుగా నర్సింహులు రాజు కోశాధికారిగా వెంకటేష్ మరోఐదు మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందనీ ఆయన మీడియాకు తెలిపారు...

బాలికల మేధస్సుకు పదును...
ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఇబ్రహీంపట్నం నల్లకంచె గురుకుల పాఠశాలలో జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్

63 పాఠశాలల నుంచి 252 మంది విద్యార్థుల ప్రతిభా పాటవాలు

స్టాళ్లను సందర్శించి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి





ఇబ్రహీంపట్నం, నవంబర్ 17(లోకల్ గైడ్) : ఇబ్రహీంపట్నం నల్లకంచెలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన) విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో వివిధ జిల్లాలకు చెందిన 63 పాఠశాలల నుండి 252 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని చాటుకున్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమస్యలతో పాటు నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్లకు శాస్త్రీయ పరిష్కారాలను చూపుతూ విద్యార్థినులు రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి గురుకుల విద్యార్థినులు సంప్రదాయ సాంస్కృతిక నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ప్రాంగణంలోని ప్రతి స్టాల్‌ను ఆసక్తిగా సందర్శించారు. విద్యార్థినులు రూపొందించిన ప్రాజెక్టుల పనితీరును, వాటి ఉద్దేశాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చిన్న వయసులోనే శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తూ వినూత్న ఆవిష్కరణలు చేయడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఉత్సాహం, వినూత్న ప్రయోగాలతో గురుకుల పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర ఎంతో కీలకం

-టి యూ డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాళాహత్ అలీ.



ఎల్ బి నగర్, నవంబర్ 17, (లోకల్ గైడ్):తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని టి యు డబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షులు కే విరాహత్ అలీ అన్నారు. మంగళవారం తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర - ఉద్యమకారుల గుర్తింపు - సందేహాల నివృత్తి" అనే అంశంపై చైతన్యపురి లోని సాయిరాం గార్డెన్స్ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టి యు డబ్ల్యూ జే) ఎల్.బి.నగర్ జోన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి అయన గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అనిర్వచనీయమన్నారు. ఉద్యమ సమయంలో జర్నలిస్టులు సైతం తెలంగాణ వాణి వాణి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తమ ముందున్న కర్తవ్యం అనే భావనతో ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ కోదండరాం, శోభన్ రెడ్డి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్ బి నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి, టీ యూ డబ్ల్యూ జే ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణి రాములు, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కిషన్, రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణలతో పాటు జోన్ పరిధిలోని 130మంది ప్రధాన మీడియా సంస్థల జర్నలిస్టులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు వనసమారాధనను విజయవంతం చేసిన కుల బంధావులకు ధన్యవాదాలు

ఓకే కులం,ఓకే సంఘం మా నినాదం

సంఘం బలోపేతం కు కృషి చేస్తాం.

విలేకరుల సమావేశంలో మున్నురుకాపు సంఘం నేతల వెల్లడి.



ఖమ్మం: లోకల్ గైడ్ బ్యూరో : ఈనెల 15వ(ఆదివారం) తేదీన ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వనసమారాధనను విజయవంతం చేసిన కుల బంధావులకు ధన్యవాదాలు తెలియజేశారు.మంగళవారం ఖమ్మం నగరంలోని జడ్పి సెంటర్ లో ఉన్న మున్నురుకాపు హాస్టల్ భవనంలో అసంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో సంఘా నేతలు మాట్లాడారు.వన సమారాధనను గ్రాండ్ సక్సస్ చేసిన సంఘం పెద్దలు,యువతకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఓకే కులం,ఓకే సంఘం అనే నినాదంతో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు.అలాగే బీసీ కులన్నింటితో పాటు అణగారిన వర్గాలను ఐక్యత చేసి మాహక్కుల కోసం పోరాడతామని పేర్కొన్నారు.బీసీ కులాలను అందులో మున్నురుకాపు కులాన్ని ప్రధానంగా పాలక వర్గాలు ఉన్న జనాభా కంటే తక్కువగా చూపించి అణచి వేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వనసమరాధన కు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 30 వేల మంది కి భోజన వసతి కల్పించిన సంఘం గౌరవ అధ్యక్షులు,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మున్నురుకాపు కులంలో వెనుక బడిన నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లల విద్య నిమిత్తం,అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి ఆర్థిక చేయుత కల్పించే దిశగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారి ఎంపీ నిధుల నుంచి సంఘం ఫంక్షన్ హల్ కు మంజూరు చేసిన గ్రాంట్ తో ఫంక్షన్ హల్ అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. గ్రామీణ,నియోయోజకవర్గ, పట్టణ స్థాయిలో సంఘ సభ్యులకు సభ్యత్వ నమోదు కల్పిస్తూ ఐక్యతను చాటుకుంటామన్నారు. పార్టీలకు అతీతంగా వనసమారాధన కు హాజరై విజయవంతం చేసిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు శీలంశెట్టి వీరభద్రం,పసుపులేటి దేవేంద్రం,గౌరవ సలహాదారులు జాబిశెట్టి శ్రీనివాసరావు, పొదిలా రవికుమార్, మెంతుల శ్రీశైలం,జిల్లా కోశాధికారి మడూరి పూర్ణచందర్ రావు,ఉపాధ్యక్షులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట రాజశేఖర్, మాటేటి నాగేశ్వరరావు, ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మేకల బిక్షయ్య,పట్టణ అధ్యక్షులు పార ఉదయ్ కుమార్,పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు కొలనుపాక రమాదేవి,కోశాధికారి జీవిఎల్ నరసింహారావు,సంఘం నాయకులు కోనేటి నారాయణ,వనం శ్రీనివాసరావు, పాశం నాగేశ్వరరావు, తిరుమలశెట్టి జయలక్ష్మి,కొలనుపాక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వాల్టా చట్టానికి తూట్లు..
శేరిలింగంపల్లి రెవెన్యూ మండలంలో యథేచ్ఛగా భూగర్భ జలాల తోడకం!

-అడుగంటుతున్న భూగర్భ జలాలు..

పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

-మొద్దు నిద్రలో తహసీల్దార్ కార్యాలయం!

-అనుమతులు ఉన్నాయా? అక్రమ బోర్లు ఎన్ని? వెయ్యి,

1200 అడుగుల లోతు వరకు తవ్వకాలు


-అనుమతులకు మించి బోర్ల తవ్వకాలు

-చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.. ప్రత్యేక కథనం



శేరిలింగంపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి రెవెన్యూ మండల పరిధిలో భూగర్భ జలాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది. రోజురోజుకూ పెరుగుతున్న జనాభా, భారీ నిర్మాణాలు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్‌మెంట్లు, పరిశ్రమల అవసరాల నేపథ్యంలో భూగర్భ జలాల వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ వాటి నియంత్రణ, పరిరక్షణపై సంబంధిత అధికారులు తగిన స్థాయిలో దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాల్టా చట్టం నిబంధనలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు ఎంతవరకు జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. "అడుగంటుతున్న జలాలు.. అనుమతుల కు మించి బోర్ల తవ్వకాలు?" శేరిలింగంపల్లి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలపై ఆధారపడే నివాస సముదాయాలు, వాణిజ్య సంస్థలు, నిర్మాణ రంగ కార్యకలాపాలు పెరుగుతున్నాయి. నీటి అవసరాలను తీర్చుకునేందుకు బోర్‌వెల్స్‌పై ఆధారపడుతున్న వారి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే ప్రభుత్వం బోర్లు వేసుకోవడానికి అనుమతులు మంజూరు చేసే సమయంలో నిర్దిష్ట లోతును సూచిస్తున్నప్పటికీ, కొందరు అనుమతులు తీసుకున్న అనంతరం నిబంధనలను పక్కనపెట్టి వెయ్యి అడుగులు, 1200 అడుగుల వరకు బోర్లు తవ్వుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అనుమతించిన లోతు ఎంత? వాస్తవంగా బోర్లు ఎంత లోతు వరకు తవ్వుతున్నారు? అనే అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనుమతులకు మించి బోర్లు తవ్వుతున్న వారిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. అనుమతించిన లోతును మించి బోర్లు తవ్వితే భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "వాల్టా చట్టం అమలు బాధ్యత ఎవరిది?" భూగర్భ జలాల వినియోగం, సంరక్షణ, బోర్ల తవ్వకాల నియంత్రణకు వాల్టా చట్టం నిబంధనలు ఉన్నాయి. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అక్రమ నీటి వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత కలిగి ఉన్నాయి. ముఖ్యంగా రెవెన్యూ అధికారులు, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ శేరిలింగంపల్లి రెవెన్యూ మండలంలో ఈ వ్యవహారంపై తహసీల్దార్ కార్యాలయం ఎలాంటి పర్యవేక్షణ చేపడుతోంది? ఎన్ని బోర్లకు అనుమతులు ఇచ్చారు? ఎన్ని అక్రమ బోర్లను గుర్తించారు? అనుమతులకు మించి లోతు తవ్వినా బోర్లు ఎన్ని? ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? అనే వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది. అధికారుల పర్యవేక్షణ లోపంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "కలెక్టర్ స్పందించాలి.. సమగ్ర తనిఖీలు చేపట్టాలి!" రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి శేరిలింగంపల్లి మండల పరిధిలోని బోర్‌వెల్స్‌పై సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు పొందిన బోర్ల లోతును పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వెయ్యి, 1200 అడుగుల వరకు తవ్విన బోర్లను గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు వాణిజ్య అవసరాలకు భూగర్భ జలాల వినియోగంపై నిరంతర పర్యవేక్షణ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. భూగర్భ జలాలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన సహజ సంపద. వాటి సంరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో తీవ్ర నీటి సంక్షోభం ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయం స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడుతుందా? లేక వాల్టా చట్టం కేవలం కాగితాలకే పరిమితం అవుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

దాత్‌పల్లిలో నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ..
ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందజేత



ఇబ్రహీంపట్నం/నుంచాల (లోకల్ గైడ్) : మండల పరిధిలోని దాత్‌పల్లి గ్రామంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఆసరా పెన్షన్లను అందజేశారు. మంచాల మండల కాంగ్రెస్ నాయకులు పాలకుర్ల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో, ప్రత్యేక చొరవతో మంజూరైన 16 మంది నూతన లబ్ధిదారులకు గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా పెన్షన్ మంజూరు పత్రాలు మరియు నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందజేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అర్హులను గుర్తించి వారికి పెన్షన్లు అందేలా కృషి చేసిన పాలకుర్ల శేఖర్ గౌడ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నాయకులు పాలకుర్ల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల కష్టాలను గుర్తించి ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 16 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయించారని తెలిపారు. ఆసరా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, పాలకుర్ల శేఖర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట నవంబర్ 17: నారాయణపేట మెడిక ల్ కాలేజీ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారు లను ఆదేశించారు. మంగళ వారం నారాయణపేట మెడికల్ కాలేజీని జిల్లా కలెక్టర్ ప్రియాంక పనుల ను పరిశీలించారు. అలాగే ఎం సి హెచ్ మదర్ చైల్డ్ హాస్పిటల్ పనులను కూడా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్, డయాలసిస్, ఇంప్లాంట్ అన్ని విభాగాలపై ఆరా తీసి పలు పనులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. నర్సింగ్ కాలేజీ పనులను పరిశీలించి త్వరగా హార్డ్ వర్క్ చేయాలని ఆదేశించా రు. నర్సింగ్ కాలేజీలో ఎంతమంది ఉన్నారని కలెక్టర్ ఆరా తీశారు. స్పోర్ట్స్ కొరకు లోపల బ్యాడ్మింటన్ పెట్టాలని బయట పికిల్ బాల్, షటిల్ గ్రౌండ్ వేసేలా చర్యలు చర్యలు తీసుకోవాలని డివైస్ ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ జి వేణుగోపాల్, ఏఈ సాయి మురారి, మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ సంపత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇందిరమ్మ భీమా

కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట నవంబర్ 17 : ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు చేసేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఆదేశిం చారు. మంగళవారం ఇంది రమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై గూగుల్ మీట్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికా రులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఫుడ్ సేఫ్టీ కార్డు ఉన్న వారికి లేని వారికి కూడా ఈ పథకానికి అర్హు లని తెలిపారు. వార్డ్ వైస్ గా చేసి మున్సిపల్ కమిష నర్లు నిర్వహించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు లొకేషన్ పంపాలని తెలి పారు. తాగునీటి వసతి శ్యామ్యాన వేసి ప్రతి ఒక్క రికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. దరఖా స్తులలో రేషన్ డీలర్ సహాయం తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ విజిట్ చేసి నివేదిక పంపాలన్నారు. తాసిల్దార్, ఎం. పి.డి.ఓ.లు అందుబాటులో ఉండి సేవ లందించాలన్నారు.పబ్లిక్ రిప్రజెంట్లను పిలవాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సీరియస్గా తీసుకొని పనిచే యాలని ఆదేశించారు. జీవి త బీమా చేసుకోవడం వల్ల రూ. 5 లక్షల బీమా ఉంటుందని తెలిపారు. కుటుంబాన్ని పోషించే 18 నుండి 59 వయసుగల యజమానికి వర్తిస్తుందని తెలిపారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న ఈ పథకం ప్రారం భించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను సంబంధిత అధికారు లు తదితరులు పాల్గొన్నా రు.

మాదకద్రవ్య రహిత భారతదేశమే మన లక్ష్యం

నషా ముక్త్ భారత్ అభియాన్



నారాయణపేట నవంబర్ 17:యువత మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, బాధ్యతా యుతమైన జీవితాన్ని గడపాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్ట ర్‌నుగౌరవ జిల్లా కలెక్ట ర్ ,రెడ్ క్రాస్ జిల్లా అధ్య క్షులు ప్రియాంక ఆవిష్కరిం చారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసై టీ చైర్మన్ హరినారాయణ బట్టాద, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు సుధర్షన్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ప్యాట్రన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్ పాల్గొని పోస్టర్‌ను ఆవి ష్కరించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబ వ్యవ స్థకు, సమాజ అభివృద్ధికి కూడా తీవ్ర నష్టం కలిగి స్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాలు మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై దృష్టి సారిం చాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుష్ప్ర భావాలపై విద్యార్థులు, యువత ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వివిధ అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తామని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

సైబరాబాద్‌లో పోస్టర్ రహిత నగరానికి ప్రత్యేక చర్యలు

హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వద్ద పారిశుద్ధ్య తనిఖీ- అనధికార పోస్టర్ల తొలగింపుపై అధికారుల దృష్టి



సైబరాబాద్, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న 10 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మియాపూర్ సర్కిల్-48, శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని హఫీజ్‌పేట్ డివిజన్ హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా "పోస్టర్ రహిత సైబరాబాద్" కార్యక్రమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మియాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిప్యూటీ ఈఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ- ఎస్ డబ్ల్యూఎమ్), శానిటేషన్ రిసోర్స్ పర్సన్ (ఎస్ఆర్ పి), రాంకీ సంస్థ ప్రతినిధులతో కలిసి ఈ తనిఖీ చేపట్టారు. ఫ్లైఓవర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రజా ఆస్తులపై ఏర్పాటు చేసిన అనధికార పోస్టర్లు, గోడ ప్రకటనలు, ఇతర ప్రచార సామగ్రిని గుర్తించి తొలగించడంపై దృష్టి సారించారు. అనధికార పోస్టర్లను పూర్తిస్థాయిలో తొలగించాలని, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని అధికారులకు సూచించారు. అలాగే తొలగించిన ప్రాంతాల్లో తిరిగి పోస్టర్లు ఏర్పాటు కాకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, పారిశుధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రభుత్వ ఆస్తులపై అనధికార ప్రచారాన్ని అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన కల్పించడం, నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా సైబరాబాద్‌ను పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు సీఎంసీ కృషి చేస్తోందని అధికారులు తెలిపారు.

మోయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారినిపై ఏసీబీ డీఫ కేసు

ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు.. రూ.6.76 కోట్ల అక్రమ ఆస్తులు గుర్తింపు



సైబరాబాద్, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మోయినాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిణిగా పనిచేస్తున్న గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆదాయానికి మించిన ఆస్తుల (డీఏ) కేసు నమోదు చేసింది. సోమవారం ఆమె నివాసంతో పాటు బంధువులు, సన్నిహితులు, బినామీలకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.6.76 కోట్ల విలువైన స్థిర, చరాస్తులు, పెట్టుబడులను గుర్తించారు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. గుండు వాణి తన ప్రభుత్వ ఉద్యోగ విధుల్లో అవినీతి పద్ధతులకు పాల్పడుతూ, తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల్లో జడ్చర్ల, పాలకుర్తిలో రెండు ఓపెన్ ప్లాట్లు, అత్తాపూర్‌లో ఒక ఫ్లాట్‌తో పాటు జీ+2 నివాస భవనం, కోయిలకొండ మండలంలో 1.10 ఎకరాల వ్యవసాయ భూమిని గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.4.25 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. అదేవిధంగా రూ.5.47 లక్షల నగదు, మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవాని వైన్స్‌లో రూ.50 లక్షల పెట్టుబడులు, రూ.1.30 కోట్ల విలువైన షేర్లు, బ్యాంకు ఖాతాల్లో రూ.7.97 లక్షల నిల్వలు గుర్తించారు. 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.50 లక్షల విలువైన వాహనాలు, రూ.5.10 లక్షల విలువైన గృహోపకరణాలను కూడా గుర్తించారు. ఈ విధంగా గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ రూ.6,76,45,738గా ఏసీబీ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ఆస్తుల మార్కెట్ విలువ దీనికంటే గణనీయంగా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, వాటి విలువపై మరింత పరిశీలన, ధ్రువీకరణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. "లంచం కేసులో ఇప్పటికే అరెస్టు.." గతంలో సెప్టెంబర్ 30న గుండు వాణి ఓ పంచాయతీ కార్యదర్శి ద్వారా రూ.75 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆ కేసులో ప్రస్తుతం ఆమె న్యాయస్థాన కస్టడీలో ఉన్నారు. తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆమెను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు ఎదుట ప్రొడక్షన్ ట్రాన్సిట్ వారెంట్‌పై హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ వెల్లడించింది.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్



నారాయణపేట నవంబర్ 17 : ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు అని నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ అధికారుల కుసూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం అన్ని శాఖల పనితీరుపై సమీక్ష -- ప్రతి విభాగాన్ని స్వయంగా ఆమె పరిశీలించారు. ప్రతి విభాగాన్ని స్వయంగా సందర్శించి, ఆయా శాఖల పనితీరు, జరుగుతున్న అభివృద్ధి పనులు, వాటి పురోగతిని క్షేత్రస్థా యిలో పరిశీలించారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ప్రాధా న్యతతో స్వీకరించి, సాధ్య మైనంత త్వరగా పరిష్కరిం చాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరి తగతిన పరిష్కరించి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరు గైన మున్సిపల్ సేవలు అందించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వివిధ విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్దాక్షిణ్యంగా ప్రాథమిక పశువైద్యశాల ప్రహరీ గోడ కూల్చివేత!

బడా బిల్డర్‌కు ప్రయోజనం చేకూర్చేందుకే కూల్చివేశారనే అనుమానాలు

పశువైద్యశాలను పునరుద్ధరించాలి.. మిద్దెల మల్లారెడ్డి

శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పశువైద్యశాల ప్రహరీ గోడను అధికారులు కూల్చివేయడంపై బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైటెక్ సిటీ డివిజన్ పరిధిలోని మాదాపూర్ గ్రామ సర్వే నంబర్ 87లో ప్రధాన రహదారిపై ఉన్న ఈ పశువైద్యశాలను అప్పటి ప్రభుత్వం 1991లో నిర్మించిందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా స్థానిక ప్రజలకు, పశుపోషకులకు సేవలందిస్తున్న ప్రభుత్వ వైద్యశాల ప్రహరీ గోడను ఎలాంటి ముందస్తు చర్యలు లేకుండా కూల్చివేయడం అన్యాయమని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విజయ డెయిరీకి కొంత స్థలాన్ని కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం పశువైద్యశాల వెనుక భాగంలో ఓ బడా బిల్డర్ భారీ అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారని, ఆ నిర్మాణానికి పశువైద్యశాల అడ్డుగా ఉందనే కారణంతోనే అధికారులు ప్రహరీ గోడను తొలగించారా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని మల్లారెడ్డి అన్నారు. సంబంధిత వ్యక్తులు, అధికారుల మధ్య కుమ్మక్కు జరిగిందనే అనుమానాలు కూడా ఉన్నాయని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులే ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ వైద్యశాల ప్రహరీ గోడను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, కూల్చివేతకు గల కారణాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పశువైద్యశాలను యథావిధిగా పునరుద్ధరించి, ప్రహరీ గోడను తిరిగి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమం చేపడతామని మిద్దెల మల్లారెడ్డి హెచ్చరించారు.

సదరం సర్టిఫికెట్లు ఉన్నా.. పింఛన్ రాని దుస్థితి!

- చేయూత జాబితాలో ఇద్దరి పేర్లు గల్లంతు.

- ప్రమాదాల్లో దివ్యాంగులుగా మారిన బాధితుల ఆవేదన.

- అర్హతను పరిశీలించి పింఛన్లు మంజూరు చేయాలని వేడుకోలు.



లోకల్ గైడ్ /బంట్వారం : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలనే లక్ష్యం క్షేత్రస్థాయిలో నెరవేరడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదాల్లో గాయపడి దివ్యాంగులుగా మారిన తమకు సదరం ధ్రువీకరణ పత్రాలు ఉన్నప్పటికీ చేయూత దివ్యాంగుల పింఛన్లు మంజూరు కాలేదని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి రమేష్‌గౌడ్, బేగరి నాగయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాణాలు పూర్తి చేసినా ఫలితం శూన్యం.

వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి రమేష్‌గౌడ్, బేగరి నాగయ్య ప్రమాదాల్లో గాయపడి దివ్యాంగులుగా మారారు. దీంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదరం శిబిరానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలు పొందారు. అనంతరం చేయూత దివ్యాంగుల పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. తమకు పింఛన్ మంజూరవుతుందని ఆశగా ఎదురుచూశారు. అయితే ఇటీవల ప్రకటించిన నూతన పింఛన్ల మంజూరు జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు.

ఆర్థిక ఇబ్బందులతో సతమతం.

ప్రమాదాల కారణంగా దివ్యాంగులుగా మారడంతో రోజువారీ జీవనం సాగించడమే కష్టంగా మారిందని బాధితులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అందించే పింఛన్ తమకు ఎంతో ఆసరాగా ఉంటుందని చెబుతున్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలు పొంది, పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మంజూరు కాకపోవడం తమను ఆందోళనకు గురిచేస్తోందని వాపోతున్నారు.


అధికారులు స్పందించాలి.

సంబంధిత అధికారులు తమ దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హతలను నిర్ధారించి దివ్యాంగుల పింఛన్లు మంజూరు చేయాలని ఈడిగి రమేష్‌గౌడ్, బేగరి నాగయ్య ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అర్హులైన దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం.

- పార్టీలకతీతంగా పథకాల అమలు.. అర్హులకు అన్యాయం జరగనివ్వం.

- చేయూత పింఛన్ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



లోకల్ గైడ్/బంట్వారం: అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం బంట్వారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఎంపీడీఓ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఈ నెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా పింఛన్లకు అర్హత ఉండి మంజూరు కాని వారు నిరాశ చెందవద్దని, అర్హులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

రూ.వెయ్యి కోట్లతో రహదారుల అభివృద్ధి.

వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నామని స్పీకర్ తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.వెయ్యి కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఇళ్లు మంజూరు కాని అర్హులు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వాటి అమలుకు ప్రజలు సహకరించాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించడమే తమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

400కు పైగా విద్యాసంస్థల్లో 3.5 లక్షల మంది విద్యార్థులకు చేరువైన సైబరాబాద్ పోలీస్, సీఎంసీ

సైబరాబాద్ మూవ్స్-2026పై వర్చువల్ అవగాహన కార్యక్రమం..


విద్యార్థుల భాగస్వామ్యంతో సురక్షితమైన, ట్రాఫిక్ రద్దీ లేని నగర నిర్మాణానికి పిలుపు



సైబరాబాద్, నవంబర్ 17: (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మూవ్స్-2026 కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ పోలీస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో వర్చువల్ ఇంటరాక్షన్ నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా 400కు పైగా విద్యాసంస్థల్లోని సుమారు 3.5 లక్షల మంది విద్యార్థులకు చేరువయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన, విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో లైవ్ వర్చువల్ సెషన్ ద్వారా మాట్లాడారు. 400కు పైగా విద్యాసంస్థలు జూమ్ ద్వారా పాల్గొనగా, మరో 200-300 మంది యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్సీ ఎస్సీ) సీఈఓ నవీద్ ఖాన్, డబ్ల్యూఆర్ఐ ఫెలో శ్రీనివాస్ అల్లవల్లి సైబరాబాద్ మూవ్స్-2026 లక్ష్యాలు, ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రాముఖ్యత, పట్టణ రవాణా సమస్యల పరిష్కారంలో విద్యార్థుల పాత్రను వివరించారు. డిసిపి ట్రాఫిక్-× రవి కుమార్, అడిషనల్ డిసిపి ట్రాఫిక్ హనుమంతరావు పాల్గొన్నారు. సురక్షితమైన రహదారులు, ట్రాఫిక్ రద్దీ లేని రవాణా వ్యవస్థ, మెరుగైన రోడ్డు క్రమశిక్షణ, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కమిషనర్లు పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం ప్రయాణికులు మాత్రమే కాకుండా నగర రవాణా సమస్యల పరిష్కారంలో కీలక భాగస్వాములని తెలిపారు. సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ఎస్సీఎస్సీ సహకారంతో అమలవుతున్న స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, బాధ్యతాయుతమైన ప్రయాణంపై అవగాహన కల్పించడం దీని ప్రధాన ఉద్దేశం. నవంబర్ 26 నుంచి 28 వరకు టి-హబ్ లో సైబరాబాద్ మూవ్స్-2026 నిర్వహించనున్నారు. ఇందులో ఇంటరాక్టివ్ మ్యాప్‌లు, రోడ్డు భద్రతపై అవగాహన, పట్టణ రవాణా నిపుణులతో ముఖాముఖి, ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఎంపికైన ప్రాజెక్టుల ప్రదర్శనకు అవకాశం కల్పించనున్నారు. ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రతిపాదనల సమర్పణకు నవంబర్ 20 చివరి తేదీగా నిర్ణయించారు. మరిన్ని వివరాలకు www.cyberabadmoves.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

తెలంగాణ ప్రదాత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ

నిజాంపేట్‌లో ఏకలవ్య భవనం నిర్మాణం, ఎరుకల సమాజానికి ఎమ్మెల్సీ అవకాశం, పిగ్ ఫామ్స్ అభివృద్ధి, ఎరుకల నాంచారమ్మ జాతర నిర్వహణపై కేసీఆర్‌తో కీలక చర్చ



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసి, ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, ఆటుపోట్లను ఎదుర్కొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోనేటి నరసింహ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో చూపిన నాయకత్వ పటిమను కోనేటి నరసింహ కొనియాడారు. ఈ ఆత్మీయ భేటీలో ఎరుకల సామాజిక అభ్యున్నతికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేసీఆర్ గారితో ప్రత్యేకంగా1 గంట.10 నిమిషాలు చర్చించారు.నిజాంపేట్‌లో ఏకలవ్య భవనం: ఎరుకల జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచేలా నిజాంపేట్‌లో ఏకలవ్య భవనం నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఎరుకలకు ఎమ్మెల్సీ అవకాశం: రాజకీయంగా వెనుకబడిన ఎరుకల సమాజానికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాల్సిన అవసరాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఫామ్స్ అభివృద్ధి: తరతరాలుగా ఎరుకల జీవనోపాధిలో భాగంగా ఉన్న పందుల పెంపకాన్ని ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేసి, ఎరుకల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా ప్రభుత్వ సహకారం అందించాల్సిన అంశంపై చర్చించారు.ఎరుకల నాంచారమ్మ జాతర అభివృద్ధి: ఎరుకల జాతి ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ ఎరుకల నాంచారమ్మ జాతర విశిష్టత, చారిత్రక నేపథ్యం, సంప్రదాయాలు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న జాతర వివరాలను కోనేటి నరసింహ కేసీఆర్ కి వివరించారు.భువనగిరి యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామం ఎరుకల నాంచారమ్మ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వం గుర్తించింది అని కెసిఆర్ గుర్తు చేయడం జరిగింది అదేవిధంగా రామప్ప దేవాలయ సమీపంలోని రామానుజపురం వద్ద నిర్వహించే ఈ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎరుకల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. జాతరకు ప్రభుత్వ గుర్తింపు, అవసరమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, భవిష్యత్తులో మరింత ఘనంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కేసీఆర్ ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, ఆదివాసీ ఎరుకలతో పాటు బడుగు, బలహీన వర్గాల హక్కులు, వారి రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై అభిప్రా యాలను పంచుకున్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ఉద్యమంలో కేసీఆర్ నాయకత్వం, పట్టుదల, త్యాగనిరతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కోనేటి నరసింహ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, రాష్ట్ర సాధన ఉద్యమ స్ఫూర్తికి కేసీఆర్ ప్రతీకగా నిలిచారని అన్నారు. ఎరుకల సమాజానికి విద్య, ఉపాధి, ఆర్థిక అభివృద్ధి, సాంస్కృతిక గుర్తింపు, రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా కోనేటి నరసింహ తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పేర్లు ఉండ్రాతి రవి టి ఎ వై ఎస్ ఎల్బీనగర్ అధ్యక్షులు బి ఆర్ ఎస్ నాయకులు పల్లంకొండ సుధాకర్ ఎరుకల యువజన సంఘం నాయకులు బి ఆర్ ఎస్ నాయకులు

జై తెలంగాణ! జై కేసీఆర్! జై ఏకలవ్య! జై నాంచారమ్మ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ముగిసిన జిల్లా స్థాయి అండర్ 14 బాలుర క్రికెట్ ఎంపికలు



నారాయణపేట నవంబర్ 17: 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడి యంలో జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలు జిల్లా డి పై ఎస్ ఓ,ఎస్ జి ఎఫ్ వెంకటేష్ శెట్టి, శ్రీనివాసరెడ్డిపాల్గొని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా వీరు మాట్లాడుతూ క్రికెట్ కోసం రోజు శ్రమిస్తే శారీరకంగా దృడంగా ఉండ టమే కాకుండా అన్నింటిలో చురుకుగాఉంటారని,జిల్లాలోని క్రీడాకారులు బాగా రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి లో పాల్గొని జిల్లాకు మంచిపేరు తీసుకుని రావా లని కోరారు.ఈసందర్భంగా అండర్ 14 క్రికెట్ నిర్వహిం చారు.ఇందులో ఎంపికైన వారు వనపర్తి లో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో నారాయణపేట జిల్లా తరుపున పాల్గొంటా రని ఎస్ జి ఎఫ్ నారాయ ణపేట జిల్లా సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్ ఏ ఈ లక్ష్మి గారు వ్యాయమ ఉపాధ్యా యులు రమణ,సాయినాథ్,బెలాలి, రవికుమార్ రామకృష్ణ రెడ్డి,కోచిలు, అజయ్, సురేష్, కార్తీక్ లు పాల్గొ న్నారు.

ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించిన పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, నవంబర్ 17 (లోకల్ గైడ్): చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లిలో డిసెంబర్ 12, 13, 14 తేదీలలో నిర్వహించనున్న ఇస్తేమా కార్యక్రమానికి సంబంధించి వివిధ శాఖలకు అప్పగించిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం శంకర్‌పల్లిలో స్థానిక శాసన సభ్యులు కాలే యాదయ్య, ముస్లిం మత పెద్దలు, ఇస్తేమా నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యక్రమ నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఇస్తేమా కార్యక్రమ నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు, ప్రభుత్వం తరపున అందించాల్సిన సేవలపై నిరంతరం వివరాలు తెలుసుకుంటూ అధికారులకు తగిన మార్గదర్శకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. కేవలం పనులు పూర్తి చేయడమే కాకుండా చేపట్టిన ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇస్తేమా కార్యక్రమానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, రహదారులు, పార్కింగ్, వైద్య సేవలు, ఇతర అవసరమైన ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందించేందుకు ముందస్తు



ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గతంలో పరిగిలో నిర్వహించిన ఇస్తేమా కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నిర్వాహకులకు పూర్తి సహకారం అందించారని కలెక్టర్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో శంకర్‌పల్లిలో కూడా ఇస్తేమా నిర్వాహకులతో అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ, వారి అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు లే దా ఇబ్బందులు ఎదురైతే సంబంధిత ఆర్డీఓ దృష్టికి లేదా తన దృష్టికి వెంటనే తీసుకురావాలని తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నామని, ఆ సమావేశానికి రాష్ట్ర మంత్రి హాజరయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అప్పటిలోగా అన్ని శాఖలకు అప్పగించిన పనులను పూర్తి చేసి, ఏర్పాట్ల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రేపటి నుంచే పనులను మరింత వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఇస్తేమా కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇస్తేమా కార్యక్రమ నిర్వహణకు అవసరమైన నిధులను ముందుగానే మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి ఇస్తేమా నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య, ఎంఐఎం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (టీఎంఆర్) వైస్ చైర్మన్, అధ్యక్షులు మహమ్మద్ ఫహీమ్ ఖురేషి, లార్డ్స్ కళాశాల యజమాని బాషా సాహెబ్, ఇస్తేమా కార్యక్రమ బాధ్యతలు నిర్వహిస్తున్న మౌలానా అబ్దుస్ సమద్ సాహెబ్, ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీ ఉల్లా, మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అబ్దుల్ హమీద్, చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి, తహసీల్దార్ సురేందర్, డీసీపీ యోగేష్ గౌతమ్, ఏసీపీ కిషన్, మున్సిపల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ యోగేష్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, వివిధ శాఖల అధికారులు, ఇస్తేమా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో ఐదు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 100 శాతం అక్షరాస్యత సాధించాలి



రంగారెడ్డి జిల్లా బ్యూరో , (లోకల్ గైడ్) : షాబాద్ మండలాన్ని ఉల్లాస్ -- నవ భారత్ సాక్షరతా కార్యక్రమం కింద రాష్ట్రంలోనే తొలి 100 శాతం అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింటి సర్వేను ఐదు రోజుల్లో పూర్తి చేయాలని మండల అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టం చేశారు. సిప్స్ సర్వే ప్రకారం షాబాద్ మండలంలోని 41 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 15,507 కుటుంబాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కుటుంబాలను అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు ఇతర సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు సమానంగా కేటాయించి, ప్రతి ఇంటిని సందర్శించి నిరక్షరాస్యులను గుర్తించాలని సూచించారు. ఈ సర్వేకు షాబాద్ మండల స్థాయి ఓవరాల్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎం ఈ ఓ, సిడిపిఓ , సెర్ప్ , ఏ పి ఎం-ఎంఐఎన్ఆర్ఈజీఎస్ , అధికారులు తమ పరిధిలోని సిబ్బందిని వెంటనే కేటాయించి, సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సర్వేలో భాగంగా 15 సంవత్సరాలు నిండిన ప్రతి నిరక్షరాస్యుడిని గుర్తించి వయోజన విద్యాశాఖ అందించే ప్రొఫార్మాలో వివరాలు నమోదు చేయాలని, ముఖ్యంగా 15 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల నిరక్షరాస్యులందరినీ గుర్తించి ఉల్లాస్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పూర్తయిన వెంటనే గ్రామాల్లో అక్షర కేంద్రాలను ఏర్పాటు చేసి, వాలంటీర్లు, కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత సహకారంతో బోధనా కార్యక్రమాలను ప్రారంభించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ అక్షరాస్యత అందించడమే లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది సమష్టిగా కృషి చేసి షాబాద్ మండలాన్ని 100 శాతం అక్షరాస్య మండలంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వేకు అవసరమైన ప్రొఫార్మా, శిక్షణ, సాంకేతిక సహకారాన్ని జిల్లా వయోజన విద్యా ఉప సంచాలకులు శ్రీమతి కె. అనిత అందిస్తారని తెలిపారు.

ఆరు గ్యారంటీలు.. 420 హామీలు ఏమయ్యాయి

ప్రజలకు సమాధానం చెప్పాలి

మండల బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో విఫలమైందని చర్ల మండల బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మండల కమిటీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని విమర్శించారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, రైతుబంధు కింద ఎకరానికి రూ.15 వేలు అందించలేదని, కౌలు రైతులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. రైతు బీమా, దళిత బంధు పథకాలు, కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం హామీ అమలుకు నోచుకోలేదన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ హామీలు నెరవేరలేదని పేర్కొన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి రూ.3 వేలు, మహిళా విద్యార్థినులకు స్కూటీలు, ఆటో డ్రైవర్లకు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సాయం వంటి హామీలు కూడా అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దొడ్డి తాతారావు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, ఈ నిరసన కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు పాల్గొన్నారని తెలిపారు.

మియాపూర్‌లో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు అందజేయనున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలోని మియాపూర్ సర్కిల్-48లో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం నవంబర్ 18 నిర్వహించనున్నారు. ఉదయం 11.00 గంటలకు మియాపూర్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మున్సిపల్ కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై నూతనంగా చేయూత పింఛన్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయనున్నారు నూతనంగా పింఛన్లు మంజూరైన అర్హులైన లబ్ధిదారులకు అధికారికంగా మంజూరు పత్రాలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ మేరకు మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని సంబంధిత అధికారులు, సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నూతనంగా చేయూత పింఛన్లు మంజూరైన లబ్ధిదారులందరూ బుధవారం ఉదయం 11.00 గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మున్సిపల్ కళ్యాణ మండపానికి సకాలంలో చేరుకోవాలని డిప్యూటీ కమిషనర్ కోరారు.

భువనగిరిలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 17 (లోకల్ గైడ్) : భువనగిరి పట్టణంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. కళ్యాణోత్సవంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ల పల్లి శ్రీవాణి రవికుమార్ దంపతులు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణ వేడుకలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ దంపతులకు గౌరవ కౌన్సిలర్లకు , మున్సిపల్ కమిషనర్ లకు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి , కౌన్సిలర్లు కుక్కుడుగు పద్మావతి, సుదగాని సరిత, గంజి శ్రీవాణి, తోటకూర విజయలక్ష్మి, వెంకటేష్ యాదవ్ గార్లు, మరియు భువనగిరి డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగాళ్ళ పల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో భువనగిరి పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

"నారాయణ పాఠశాల విద్యార్థి ఈ. వరుణ్ కు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ద్వితీయ స్థానం"



ఖమ్మం : లోకల్ గైడ్ బ్యూరో: నారాయణ పాఠశాలో 9వ తరగతి చదువుతున్న ఈ.వరుణ్ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించాడు . స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 10 నుంచి 12 వరకు హన్మకొండలో జే.ఎన్.ఎస్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 క్రీడా పోటీల్లో 4ఐ100 మీటర్ల రిలే విభాగంలో పాల్గొని రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు . ఈ సందర్భంగా విద్యార్థి వరుణ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ జి.నవీన్ కుమార్ యాదవ్ అభినందించారు . విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని , క్రమశిక్షణతో సాధన చేస్తే మరిన్ని విజయాలు సాధించవచ్చని తెలిపారు . విద్యార్థి విజయంపై పీఈటీలు చందు , పావని మరియు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు .

సైబరాబాద్‌లో 'పిల్లల అభిప్రాయాలకు ప్రాధాన్యత' కార్యక్రమంపై అవగాహన సదస్సు

యునిసెఫ్ సహకారంతో నిర్వహణ-పట్టణ ప్రణాళికలో పిల్లల భాగస్వామ్యం ఉండాలని కమిషనర్ ఆదేశం



సైబరాబాద్, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), యునిసెఫ్ సహకారంతో మంగళవారం సీఎంసీ కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో 'పిల్లల అభిప్రాయాలను ఆలకించడం' (ఎల్‌టీసీ) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించింది. ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్, ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధిపతులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, పట్టణ సమాజ అభివృద్ధి విభాగం (యూసీడీ) అధికారులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వార్డు స్థాయి రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు. యునిసెఫ్ సాంకేతిక బృందం కార్యక్రమ లక్ష్యాలు, మార్గదర్శకాలు, అమలు విధానంపై అవగాహన కల్పించింది. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ఒప్పందంలోని 12వ అధికరణం ప్రకారం పిల్లలకు తమను ప్రభావితం చేసే అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేసే హక్కు ఉందని వివరించారు. "మా భాగస్వామ్యం లేకుండా మా గురించి ఏ నిర్ణయమూ వద్దు" అనే నినాదంతో పిల్లలను పట్టణ అభివృద్ధిలో భాగస్వాములుగా గుర్తించాలని సూచించారు. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, పాఠశాలలు, ప్రజా రవాణా, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాలపై పిల్లల అభిప్రాయాలు సేకరించాలని తెలిపారు. భద్రతా పటాల రూపకల్పన, బృంద చర్చలు, పరిసర ప్రాంతాల పరిశీలన, చిత్రాల ద్వారా అభిప్రాయాల సేకరణ వంటి పద్ధతులను వివరించారు. ఈ సందర్భంగా సీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ.. కార్యక్రమాన్ని అన్ని వార్డుల్లో క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. పట్టణ సమాజ అభివృద్ధి విభాగం సిబ్బంది పిల్లలతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలు, సూచనలను నమోదు చేయాలని, అన్ని శాఖల అధిపతులు, జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు సమన్వయంతో వాటిని మున్సిపల్ ప్రణాళికలు, అభివృద్ధి పనుల్లో చేర్చాలని సూచించారు. పిల్లల సూచనలపై తీసుకున్న చర్యలను తిరిగి వారికి తెలియజేసేలా అభిప్రాయ స్పందన వ్యవస్థ ఏర్పాటు చేయాలని, నిర్దేశిత మార్గదర్శకాలు, కాలపరిమితుల ప్రకారం కార్యక్రమాన్ని తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. సురక్షితమైన, సమ్మిళితమైన, పిల్లలకు అనుకూలమైన నగర నిర్మాణమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం...



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి పట్టణంలోని ఎఎంసి మైదానంలో కార్తీక మాస సందర్భంగా హిందూ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో కార్తీకదీపం దీపోత్సవ కార్యక్రమ పనులు ప్రారంభించారు.బెల్లంపల్లి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు నవంబర్ 23న సాయంత్రం 6గంటలకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం,శివపార్వతుల కళ్యాణం,రుద్రాభిషేకం,చిన్నారులచే భరతనాట్యం,కూచిపూడి నాట్యాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు కోడి రమేష్ తెలిపారు.మహిళలు తమ కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు కంటెవాడ నగేష్,ప్రధాన కార్యదర్శి బాల సంతోష్,సభ్యులు బగ్గటి శేషు,కాసర్ల తిరుపతి,ఓం మారు,కోడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటామని జిల్లా మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హామీ ఇచ్చారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 56వ డివిజన్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇంట్లో ఆకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించి,ఇంట్లోని వస్తువులన్నీ కాలిపోయి తీవ్ర ఆస్తి నష్టం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు మంగళవారం సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి,వారికి ప్రభుత్వం తరుపున వచ్చే నష్టపరిహారాన్ని అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబం అధైర్యపడవద్దని,మీకు అండగా ఎల్లప్పుడు మేముంటామని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఆమెతో పాటు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కార్పొరేటర్ తూముల నరేష్,స్థానిక కార్పొరేటర్ నల్ల శంకర్,మంచిర్యాల పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత,నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచాలి.

ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి. పల్లా దేవేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలని ఎఐటియుసి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పల్లా దేవేందర్ రెడ్డి కోరారు .ఎఐటియుసి ఆధ్వర్యంలో నల్లగొండ మిషన్ భగీరథ ఎస్. ఈ .నాగేశ్వరరావు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత ఒప్పందం ప్రకారం 2026 జూలై నాటికి అగ్రిమెంట్ అయిపోయిందని జులై నుంచి కొత్త వేతనాలు పెంచాల్సి ఉన్నప్పటికీ నేటి కూడా కాంట్రాక్టర్ ల వైపు నుంచి ఎలాంటి స్పందన లేదని అన్నారు .కావున తక్షణమే కాంట్రాక్టర్ల తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచాలని ఎస్ . ఈ .ని కోరడం జరిగింది. మార్కెట్లో రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్న కార్మికుల వేతనాలు పెరగకపోవడం విచారకరమని అన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ తాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల జీవితాల్లో మాత్రం కారుమబ్బులు అలుముకున్నాయని అన్నారు .ప్రతి నెల వేతనాలు రాక చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి వ్యవస్థ పర్మనెంట్ గా ఉండాలి కావున మిషన్ భగీరథ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మిషన్ భగీరథలో పనిచేసే కార్మికులకు ఒక్కొక్క జిల్లాల్లో ఒక రకమైన వేతనాలు ఇస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన వేతనాలు, పని విధానం ఉండాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. లైన్మెన్ లు కిలోమీటర్ల దూరం సొంత వాహనాల్లో సొంత పెట్రోలు పోసుకొని ప్రయాణం చేసి అప్పుల పాలవుతున్నారని లైన్ మెన్ లకు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథలో ఏ జీవో ప్రకారం వేతనాలు ఇస్తున్నారో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఉందని అన్నారు. తక్షణమే కార్మికుల వేతనాలను పెంచకపోతే ఆందోళన చేయాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు.మూడు నాలుగు నెలలకు ఒకసారి వేతనాలు రావడం వల్ల కార్మికులు అప్పులపాలవుతున్నారని కుటుంబం గడవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఏజెన్సీలకు బకాయిలు విడుదల చేసి కార్మికులకు వేతనాలు అందే విధంగా చూడాలని కోరారు.మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు పెంచటం కోసం కాంట్రాక్టర్ లతో వెంటనే జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేవిస్ రెడ్డి ,మిషన్ భగీరథ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి జానీ ,కోశాధికారి టి సత్యనారాయణ, మేడి రామకృష్ణ ,ఏం సత్తయ్య, వై వెంకట్ రెడ్డి , సింగం మహేష్,ఎండి అలీముద్దీన్ ,శంకర్ ,మంగ యాదమ్మ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: భంకపల్లి రంగారెడ్డి

శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైభవంగా సింధూర పూజలు





కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : దక్షిణ కాశీగావిరాజిల్లుతున్న రామారెడ్డి మండల కేంద్రం ఇసన్నపల్లి గ్రామాల మధ్య వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో వైభవంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూర్ణకుంభలతో దేవునిపై చల్లారు. ఆలయ గర్భ గుడిలో ఆలయ పురోహితులు శ్రీనివాస్ శర్మ మంత్రోత్సవాలతో పాలాభిషేకం, ఆలయ చైర్మన్ చింతల శంకర్, ఈవో బూర్ల ప్రభు గుప్తా నేతృత్వంలో వైభవంగా సింధూర పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పద్ధతి ప్రకారం దర్శనాన్ని పొందారు. ఆలయ ఆవనణలోని భావి వద్ద ప్రత్యేక స్నానాలు చేసి భైరవున్ని దర్శించుకుని మొక్కులు మొక్కుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బూర్ల ప్రభు గుప్తా, అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, ఆలయ ధర్మకర్తలు ఆకుల గంగరాజు గౌడ్, బత్తుల రాంరెడ్డి, ఎర్రోళ్ల పెద్ద స్వామి, పంతుల్లు శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, రాజకీయ నాయకులు,, వ్యాపారులు, సిబ్బంది నాగరాజు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు బహుజనులంతా ఏకం కావాలి

నవంబర్ 26న సరూర్‌నగర్‌లో రాజ్యాంగ దినోత్సవ మహాసభ

ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

గోడపత్రిక విడుదల చేసిన బహుజన సేన నాయకులు



లోకల్ గైడ్ అమనగల్లు, నవంబర్ 17: రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ పరిధి సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం హాల్‌లో రాజ్యాంగ దినోత్సవ మహాసభ నిర్వహించనున్నట్లు బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ తెలిపారు. ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని వెల్లడించారు. బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరే కృష్ణ ఆధ్వర్యంలో ఈ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన గోడపత్రికను నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్కాల శేఖర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై ఇటీవల కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలు, దూషణలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న కులవాదులకు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. అంబేద్కర్ చేసిన త్యాగాలు, ఆయన అందించిన రాజ్యాంగ ఫలితాల వల్ల విద్య, రాజకీయ, ఉద్యోగ, ఆర్థిక రంగాల్లో ప్రయోజనం పొందుతున్న వారు సైతం స్పందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభకు ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కర్‌వాదులు, విద్యార్థులు, మేధావులు, కవులు, రచయితలు, కళాకారులు, ఆర్థికవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వర్కాల శేఖర్ కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర వ్యవస్థాపకుడు సుధాకర్, బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బొల్లు మహేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లేష్, మాజీ వార్డు సభ్యుడు మల్లేష్ నాయక్, బహుజన నాయకులు వెంకటేష్, పురుషోత్తం, పర్వతాలు, విజయ్, వెంకటేష్ రాజు, మాజీ సర్పంచ్ రాము, శీను, శివ తదితరులు పాల్గొన్నారు.

పేరుకే ధరల బోర్డులు... బియ్యం లేవంటున్న వ్యాపారులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : సామాన్య ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం అందించాలనే ప్రభుత్వ ఆశయానికి బెల్లంపల్లి పట్టణంలోని కొందరు బియ్యం వ్యాపారులు తూట్లు పొడుస్తు అధికారుల కళ్లుగప్పి కృత్రిమ కొరత సృష్టిస్తు వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకుగురిచేస్తున్నారని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆరోపించారు.మంగళవారం ఆయన మాట్లాడుతు ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు బియ్యం దుకాణాల యజమానులు తమ షాపుల ముందు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించబడును అంటు పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేశారు కాని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు ఆ బోర్డుల ముందు నిలబడి ఫోటోలకు పోజులిస్తు నిబంధనలు పాటిస్తున్నట్లు నటిస్తున్నారని,వినియోగదారులు బియ్యం కొనుగోలు చేయడానికి దుకాణాలకు వెళ్లినప్పుడు అసలు విషయం బయటపడుతోందని ప్రజలు ఎక్కువగా వినియోగించే జై శ్రీ రాం రకం బియ్యం కావాలని అడిగితే ఇక్కడ ఆ బియ్యం అందుబాటులో లేవంటు వ్యాపారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారని అన్నారు.గోదాముల్లో నిల్వలు ఉన్నప్పటికీ,ప్రభుత్వ ధరలకు అమ్మితే లాభాలు తగ్గుతాయనే ఉద్దేశంతోనే వ్యాపారులు ఈ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని,కేవలం ప్రచారం కోసం,అధికారులను మభ్యపెట్టడం కోసమే బోర్డులు పెట్టి ప్రజలను మోసం చేస్తున్న వ్యాపారులపై పౌర సరఫరాల శాఖ,విజిలెన్స్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రభుత్వ ధరలకు జై శ్రీ రామ్ బియ్యం అందుబాటులో ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి తోగరి రాహుల్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,రాజేష్,ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు..

తెలిపిన బేరి రామచందర్ యాదవ్

నవీన్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సంఘాల డిమాండ్



సైబరాబాద్, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు బేరి రామచందర్ యాదవ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా నాయకుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నవీన్ యాదవ్ ప్రజల మధ్య ఉంటూ వారి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని కోరుకున్నారు. నవీన్ యాదవ్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి పదవి కల్పించాలని బీసీ సంఘాల తరఫున డిమాండ్ చేస్తున్నామని బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. బీసీ నాయకులకు సముచిత రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు తెలుగు ఐలేష్ యాదవ్, బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందేలా కుమార్ యాదవ్, యాదవ సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం....

పేదలకు కొత్త చేయూత పింఛన్ల మంజూరు...

జిల్లాలో 10వేల 529కొత్త పింఛన్లు

రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి,పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌విఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,మండల తహసిల్దార్ సతీష్, క్యాతన్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి,డిసిసి ప్రతినిధి రఘునాథ్,అధికారులతో కలిసి క్యాతన్‌పల్లి,మందమర్రి ప్రాంతాలకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతు పేదలు,వృద్ధులు,దివ్యాంగులు,వితంతువులు,ఒంటరి మహిళలు,గీత కార్మికులు,చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు.గతంలో పింఛన్ల కోసం ఏండ్ల తరబడి ఎదురుచూసిన అర్హులకు ప్రస్తుతం కొత్తగా పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4లక్షల మందికి కొత్తగా పింఛన్ కార్డులు అందించనున్నట్లు తెలిపారు.మంచిర్యాల జిల్లాలో నవంబర్ నెలకు సంబంధించి మొత్తం10వేల 529కొత్త చేయూత పింఛన్లు మంజూరయ్యాయని,వీటి ద్వారా నెలకు 2కోట్ల 53లక్షల 42వేల 464 లబ్ధిదారులకు పంపిణీ కానున్నాయని తెలిపారు.ఇందులో దివ్యాంగులకు 2వేల 58,వితంతువులకు 6వేల 532,చేనేత కార్మికులకు 22,గీత కార్మికులకు 325,ఒంటరి మహిళలకు1వేయి 592పింఛన్లు మంజూరయ్యాయని,క్యాతన్‌పల్లి,మందమర్రి ప్రాంతాలకు చెందిన 1వేయి 40మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించినట్లు తెలిపారు.దివ్యాంగుల పింఛన్ల మంజూరులో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి,అవసరమైన ధ్రువీకరణ పత్రాలు పొందేలా చర్యలు తీసుకొని అర్హులకు పింఛన్ల మంజూరు చేయించడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గంలో గత సంవత్సరం సుమారు 3వేల 500ఇళ్లు మంజూరు చేయగా మొత్తం 5వేల 500ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఇప్పటి వరకు సుమారు1వేయి 800ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా దీపావళి సందర్భంగా 2లక్షల ఇండ్లను మంజూరు చేయడంతో పాటు,రాబోయే 3సంవత్సరాలలో మరో 2లక్షల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.అర్హులకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,సన్నబియ్యం పంపిణీ,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించనున్నట్లు తెలిపారు.అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి,ఎల్ఓసి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సుమారు 800 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులు వివిధ దశలలో కొనసాగుతున్నాయని తెలిపారు.రోడ్లు,డ్రైనేజీలు,త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.అమృత్ పథకం క్రింద చెన్నూర్ కు 30కోట్లు,క్యాతన్‌పల్లికి 40 కోట్లు,మందమర్రికి 30 కోట్లు కేటాయించామని తెలిపారు.గ్రామీణ రహదారుల నిర్మాణానికి సుమారు 80కోట్లు,ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి 60కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు.మందమర్రి సింగరేణి ఆధ్వర్యంలో 600ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని,ప్రభుత్వ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి 60లక్షల రూపాయలు,పాఠశాల రూఫ్ నిర్మాణానికి డిఎంఎఫ్‌టి నిధుల ద్వారా 30లక్షలు కేటాయించి పనులు పూర్తి చేసామని,మందమర్రిలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి10కోట్ల రూపాయలు కేటాయించామని,సోమనపల్లిలో సుమారు 200కోట్ల రూపాయలతో వసతి సౌకర్యాలతో కూడిన విద్యాసంస్థ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నామని,విద్యార్థులకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు.యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా యోజన ద్వారా18నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులకు 5లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు.ఈనెల19నుండి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు,శిబిరాలు నిర్వహించి,పట్టణ ప్రాంతాలలో నేరుగా వివరాల నమోదు,గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా దరఖాస్తుల ప్రక్రియ చేపట్టాలని అధికారులకు సూచించారు.రేషన్ కార్డులు లేని అర్హులైన కుటుంబాలకు కూడా పథకం ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో మంజూరైన నూతన చేయూత పింఛన్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి 40శాతం,అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించిన వారికి అర్హత ఉంటుందని వివరించారు.ధ్రువీకరణ పత్రాలలో లోపాలు ఉన్నవారు సంబంధిత వైద్య నిపుణుల కమిటీని ఆశ్రయించి అప్పీల్ చేసుకోవాలని సూచించారు.360 డిగ్రీల దేటా పరిశీలనలో అర్హులుగా గుర్తించినప్పటికీ సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందని వారి వివరాలను సరిచేసి,అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.వితంతువులు,ఒంటరి మహిళలు,దివ్యాంగులు తదితర అన్ని కేటగిరీలలో అర్హులైన వారికి పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి కష్టాన్ని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వేంసూరు మండలంలో లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల

పంపిణీ చేసిన మంత్రి





వేంసూరు, నవంబర్ - 17: లోకల్ గైడ్ బ్యూరో : ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడి కష్టాన్ని తీర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి వేంసూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల పక్షపాతి ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఆశీర్వదించి దీవించిన ఈ ప్రజా ప్రభుత్వం నిరుపేదల కష్టాన్ని ప్రత్యక్షంగా ఎరిగిన ప్రభుత్వమని అన్నారు. పేదవాడికి ఏం కావాలో గుర్తించి, వారి గుమ్మానికే సంక్షేమ పథకాలను చేరుస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లుగత పదేళ్ల పాలనలో కమీషన్ల కోసం లక్షల కోట్లను కాళేశ్వరంలో కుమ్మరించారే తప్ప, పేదవాడి సొంతింటి కలను నెరవేర్చలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ?మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు, హైదరాబాద్ పట్టణానికి లక్ష ఇళ్లను మంజూరు చేశామన్నారు. ?మొత్తం 8 లక్షల ఇళ్లకు గాను, ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున సుమారు రూ. 40,000 కోట్లతో పేద ఆడబిడ్డలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తున్నామన్నారు. ఎటువంటి కుల, మత, రాజకీయ పార్టీ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 3వ, 4వ విడతల్లో కూడా ఇందిరమ్మ ఇళ్లను అందించి తీరుతామని స్పష్టం చేశారు. రైతును రాజును చేయడమే తమ ధ్యేయమని మంత్రి తెలిపారు. ?రూ. 2 లక్షల రుణమాఫీతో పాటు, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12,000 రెండు విడతల్లో అందిస్తున్నామని తెలిపారు. ?గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అని భయపెడితే, తమ ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతన్నలకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 అదనపు బోనస్ ఇచ్చిందని అన్నారు. ?ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, రైతుల పంటలు ఎండకూడదని యూనిట్ రూ. 15 చొప్పున విద్యుత్ కొనుగోలు చేసి మరీ మొదటి పంటను పండించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు.

ఆడబిడ్డలకు ఉచిత పథకాలు, వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ, పేదింటి ఆడబిడ్డలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, పేదలకు పెద్దోళ్ళు తినే సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. గత తొమ్మిదిన్నరేళ్లలో రేషన్ కార్డులు ఇవ్వకపోతే, తమ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. ?కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో గడిచిన 33 నెలల్లో రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించామని అన్నారు. గత ప్రభుత్వం నాణ్యత లేని బతుకమ్మ చీరలు ఇస్తే, తమ ప్రభుత్వం మొదటి విడతలో పాలపిట్ట రంగు చీరలు ఇచ్చిందని, రేపు 19వ తేదీన రెండో విడతలో చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరలను ఆడబిడ్డలకు కానుకగా అందిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే 73 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 14 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో నిరుద్యోగ యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చేయూత పింఛనుల మంజూరులో భాగంగా వేంసూరు మండలంలో వితంతువులు, వివిధ వృత్తుల వారికి కలిపి కొత్తగా 686 మందికి చేయూత పింఛన్లను మంజూరు చేశామని, మిగిలిన అర్హులందరికీ త్వరలోనే పింఛన్లు అందిస్తామని అన్నారు. కొత్త వాటితో కలుపుకొని కేవలం వేంసూరు మండలంలోనే ప్రతినెలా రూ. 1 కోటి 48 లక్షల రూపాయలను ప్రభుత్వం పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తుండటాన్ని చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక రోడ్లపై విషం కక్కుతున్నాయని మంత్రి మండిపడ్డారు. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు, సన్నబియ్యం, ఉచిత కరెంటు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా పేదల ఇంటికి చేర్చుతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పింఛన్ల పంపిణీ నేడు లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ?రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందని ఎంపీ తెలిపారు. ?సన్నబియ్యం పంపిణీకి సుమారు రూ. 13 వేల కోట్ల ఖర్చు అవుతోందని తెలిపారు. ?ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ. 7 వేల కోట్ల ఖర్చుతో పాటు, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ కింద 60 లక్షల ఇళ్లకు లబ్ధి చేకూరుస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నారని తెలిపారు. ?రాష్ట్రానికి భారీగా అప్పులు ఉన్నప్పటికీ, తల తాకట్టుపెట్టి అయినా పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త సంక్షేమ పథకాలను కూడా ప్రజా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎంపీ అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఎంపీ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, మండలంలో ఇంతకుముందు 6,400 పింఛన్లు ఉండగా, అదనంగా మరో 680 పింఛన్లను మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా విచారించి, ఎటువంటి లిమిట్లు పెట్టకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈసారి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ఎంతోమంది ఎదురుచూస్తున్న అర్హులందరికీ నేడు న్యాయం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రీవెన్స్ రోజుల్లో ప్రతి 10 దరఖాస్తులలో 3 నుంచి 4 దరఖాస్తులు పింఛన్ల కోసమే వచ్చేవని, ప్రస్తుత ఈ చర్య ద్వారా లబ్ధిదారులకు పెద్ద ఎత్తున ఊరట లభించిందని తెలిపారు. వికలాంగుల పింఛన్ కింద రూ.4,016, మిగతా అన్ని రకాల పింఛన్ల కింద రూ.2,016 లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడుతుందని, ఈ మొత్తం వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఆత్మగౌరవంతో బ్రతకడానికి తోడ్పడుతుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, దాదాపు పదేళ్ల కిందట వచ్చిన పింఛన్లు గత కాలంలో నిలిచిపోయాయని, ప్రజలందరూ ఎంతో ఎదురుచూసిన ఈ పింఛన్లను నేడు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తున్నామని తెలిపారు. మొదటి విడతగా ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులకు ఈ పింఛన్లు ఇవ్వడం జరిగిందని, త్వరలోనే రెండో విడతలో వృద్ధాప్య పింఛన్లు కూడా రానున్నాయని స్పష్టం చేశారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని, మిస్ అయిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు, ఉచిత కరెంట్, 10 సంవత్సరాల తర్వాత కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డు ద్వారా ఆరు కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతన్నలకు రుణమాఫీ, రైతు భరోసా, సీజన్‌కు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు బోనస్ అందిస్తూ అన్ని వర్గాలను ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇంచార్జ్ డీఆర్డీవో శిరీష, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లగుల్ల నరసింహారావు, వైస్ చైర్మన్ కృష్ణార్జున రావు, వేంసూరు మండల తహసీల్దార్ మాణిక్ రావు, ఎంపిడివో బి. రంజిత్ కుమార్, స్థానిక సర్పంచ్ ఫక్రోద్దీన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలే లక్ష్యం...

జిల్లా ఎస్పీ నితికా పంత్..

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలని,గంజాయి సాగు,రవాణా,విక్రయం,వినియోగంపై ఉక్కుపాదం మోపాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశించారు.మంగళవారం కాగజ్‌నగర్ టౌన్ ప

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

బొగ్గు గనుల12వ వేతన ఒప్పందం అమలు చేయాలి



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : కేంద్ర ప్రభుత్వం కోల్ ఇండియా యజమాన్యం కార్మికులకు12వ వేతన ఒప్పందంపై తీవ్ర జాప్యం చేస్తుందని జూలై12026 నుండి అమలు కావాల్సిన వేతన ఒప్పందంపై ఇంతవరకు చర్చలే ప్రారంభం కాకపోవడంపై కార్మికుల్లో అగ్రహం వ్యక్తం అవుతుందని బెల్లంపల్లి టి ఎన్ టి యు సి నాయకులు ఆరోపించారు.మంగళవారం బెల్లంపల్లి కార్యాలయంలో వారు మాట్లాడుతు గడువు ముగిసినప్పటికీ జెబిసిసిఐ స్థిర కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో రాష్ట్రంలోని 42వేల మంది కార్మికుల కుటుంబాల్లో ఆందోళన నెలకొందన్నారు.కేంద్రం తనకు అనుకూలంగా 4లేబర్ కోడ్ లను అమలు చేస్తేనే వేతన ఒప్పందం అంటు కోల్ ఇండియా యజమాన్యం కాలయాపన చేస్తున్నదని,కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు.ఐదేళ్లకొకసారి సకాలంలో వేతన ఒప్పందం జరిగేది లేబర్ కోడ్లతో సంబంధం లేకుండానే కేంద్ర కార్మిక సంఘాల ప్రతినిధులతో జేబీసీసీఐ సభ్యులతో వెంటనే వేతన ఒప్పందం ఏర్పాటు చేయాలినిడిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు అమలు చేయవలసిన వేతనాలు అలవెన్సులు ఖరారు చేసి కట్టి ఇవ్వాలి,సింగరేణి వ్యాప్తంగా నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేసి యువతకు నిరుద్యోగులకు పరుగు పందెం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి,సింగరేణిలో మెడికల్ బోర్డు నెలకు 2సార్లు ఏర్పాటు చేస్తామని సింగరేణి గుర్తింపు ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని అన్నారు.సింగరేణిలో గెలిచిన గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిధ్య సంఘం కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందాయని,నూతన బొగ్గు గనులు 12వ వేతన ఒప్పందం సొంత ఇంటి పథకం మారుపేరుల సమస్య కాంట్రాక్ట్ కార్మికుల పర్మనెంట్ సమాన పనికి సమాన వేతనం కట్టి ఇచ్చి,పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం టివిన్టియుసి ఆధ్వర్యంలో 2వ విడత సింగరేణిలో కార్మిక బాట కార్యక్రమం జనవరి 2027 2వ వారంలో నిర్వహిస్తామని కలిసి వచ్చే కార్మిక సంఘాలతో సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో నాయకులు టీ మణిరాం సింగ్,గద్దెల నారాయణ,గడిపల్లి శంకర్,రఘుపతి,కర్నె శ్రీనివాస్,చంద్రమౌళి,ఎస్ఎస్ పాండే,మేకల నర్సింగ్,మల్లయ్య,బి సత్యనారాయణ,మాదాసి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్): రాష్ట్రంలోని భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు,సంబంధిత అధికారులతో భూ పరిపాలనకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ మాట్లాడుతు భూ సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.విజిలెన్స్ కేసులు,భూదాన్ భూములకు సంబంధించిన నివేదికలు,భూముల రీసర్వే పురోగతి,హైకోర్టు కేసులు,భూ భారతి పెండింగ్ దరఖాస్తులు(పాతవి, కొత్తవి),భూసేకరణ,జిఓ 59,76,118,యుఎల్ సి భూములం క్రమబద్ధీకరణకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి ప్రతి అంశానికి సంబంధించిన తాజా వివరాలు,పెండింగ్ కేసుల స్థితిగతులు,పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.యుఎల్సి భూములు,జిఓ59,76,118 క్రింద పెండింగ్లో ఉన్న క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్థితిగతులను సమీక్షించి సంబంధిత దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని తెలిపారు.భూ భారతి కార్యక్రమంలో భాగంగా పాత,కొత్త పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి,రికార్డులను అనుసరించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు.విజిలెన్స్,ఇంటెలిజెన్స్ విభాగాలకు సంబంధించిన కేసుల పురోగతి వేగవంతం చేయాలని,భూ పరిపాలనకు సంబంధించిన పెండింగ్ అంశాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తు,రికార్డులను సక్రమంగా నిర్వహించి,నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతు భూభారతి పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిఓ59,76,118 క్రింద ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.పెండింగ్లో ఉన్న దరఖాస్తులు,కేసుల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తు సంబంధిత రికార్డులు,నివేదికలను ఎప్పటికప్పుడు నవీకరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాం,కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసరావు దేశ్పాండే,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సర్కిల్-49 పరిధిలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మలేంపాటి, తెలంగాణ యాదవ కురుమ కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.రఘునాథ్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ నాయక్, కార్పొరేటర్ హమీద్ పటేల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అర్హులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని ఏ ఒక్క అర్హుడూ పింఛన్‌కు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి బస్తీ, కాలనీలో సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజాసేవకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, వార్డు మెంబర్లు కవిత, పర్వీన్ బేగం, అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పింఛన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మహిళలు,చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉషారాణి సూచించారు.మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో మంచిర్యాల షీ టీం ఆధ్వర్యంలో ఆల్ఫోర్స్ హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల భద్రత,సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తదితర ముఖ్యమైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు మహిళలు,బాలికలు ఎదుర్కొనే సమస్యలు,వేధింపుల విషయంలో భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని,గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,సందేశాలు,లింకుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు.గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మధ్య ఉన్న తేడాలను చిన్నారులకు వివరించారు.ఎవరైనా అసౌకర్యంగా ప్రవర్తించినా లేదా ఇబ్బందులకు గురిచేసినా వెంటనే తల్లిదండ్రులు,ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు.మహిళలు,చిన్నారుల రక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని,అవసరమైన సమయంలో షీ టీమ్‌లను సంప్రదించి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ (కూతురు)తేజశ్రీ కి న్యాయం కోరుతూ తల్లి నిరాహార దీక్ష.



రాజేంద్ర నగర్, నవంబర్ 17 (లోకల్ గైడ్) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధ్యాపకురాలు (కూతురు) తేజశ్రీ కి న్యాయం చేయాలని కోరుతూ ఆమె తల్లి ముషరాంబాగ్‌లోని నిరాహార దీక్ష చేపట్టారు. లైంగిక వేధింపుల ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని పదవి నుంచి తప్పించకపోగా విశ్వవిద్యాలయంలో బెదిరింపులు, ఒత్తిళ్లు కొనసాగుతున్నాయని తేజశ్రీ తల్లిదండ్రులు లక్ష్మి, లక్ష్మణ్ రావులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు క్యాంపస్ నుంచి ముషరాంబాగ్‌లోని తేజశ్రీ నివాసానికి చేరుకున్నారు. ఆమె తల్లికి సంఘీభావం ప్రకటించి, ఆమెతో కలిసి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ తేజశ్రీ తల్లి మాట్లాడుతూ తనబిడ్డ పడుతున్న వేదనను గత మూడు నెలలుగా దగ్గర నుంచి చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తేజశ్రీ తనకు ఎదురైన పరిస్థితిని కుటుంబానికి వివరించినప్పటి నుంచి అందరం ఈ విషయంపై చర్చించామని, విశ్వవిద్యాలయంలో మరెవరికీ ఇలాంటి అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కుటుంబంగా ముందుకు వచ్చామని తెలిపారు. ప్రతి విద్యార్థి భయం లేకుండా చదువుకోవాలని, అధ్యాపకులు, బోధనేతర ఉద్యోగులు గౌరవంగా పనిచేయాలన్నారు. వేధింపులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు చేయగలగాలని ఆమె ఆకాంక్షించారు. వేధింపులపై ఫిర్యాదు చేసినవారికి రక్షణ తో పాటు వారికి అండగా నిలిచినవారు బెదిరింపులకు గురికాకూడదని ఆమె కోరారు. తన బిడ్డకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపబోనని స్పష్టం చేశారు. తమ ఇంటికి వచ్చి అండగా నిలిచిన అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వైస్ ఛాన్సలర్‌పై చర్యలకు 24 గంటల గడువు....



దీక్షా శిబిరంలో మాట్లాడిన అధ్యాపకులు, విద్యార్థుల ప్రతినిధులు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య పై సంబంధిత అధికారులు 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకోవాలని కోరారు. 24 గంటల్లో అధికారులు చర్యలు తీసుకోకపోతే, వైస్ ఛాన్సలర్ స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకోకపోతే, విశ్వవిద్యాలయంలో పెద్ద ఎత్తున శాంతియుత నిరసన ప్రదర్శనలు, నిరాహార దీక్షలు చేపడతామని దీక్షా శిబిరం నుంచే పిలుపునిచ్చారు. బాధితురాలు తేజశ్రీ ఫిర్యాదుపై పోలీసులు తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి వైస్ ఛాన్సలర్ పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారికి, సాక్షులకు రక్షణ కల్పించి నిష్పక్షపాత విచారణ జరపాలని దీక్షకు సంఘీభావం తెలిపిన వారు డిమాండ్ చేశారు.

యాంటి బయాటిక్స్ అధిక వాడకం ప్రమాదకరం

ఫార్మసీ కౌన్సిల్ ఇండియా హెచ్చరిక... త్వరలో హైద్రాబాద్ లో మెగా ఫార్మసీ జాబ్ మేళా

ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ మొంతు కుమార్ ఎం పటేల్...వెల్లడి



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, అక్టోబర్17(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ ; యాంటి బయాటిక్స్ ఎక్కువ వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగి ఇబ్బందులు తప్పవని వక్తలు అభిప్రాయ పడ్డారు.మంగళ వారం వరంగల్ లో సదస్సు జరిగింది. ఫార్మసీ డిగ్రీ లేని మెడికల్ షాపుల వారు, కొంత మంది రూరల్ మెడికల్ ప్రాక్టీసనర్లు వీటి వాడకాన్ని పెంచారని అన్నారు. ఉత్తమ శిక్షణ ద్వారా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు అన్నారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో త్వరలో ఫార్మసీ మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ మొంతు కుమార్ ఎం పటేల్ ప్రకటించారు. ఇప్పటికే గుజరాత్లో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా వేలాదిమంది ఉపాధి అవకాశాలు పొందారని వెల్లడించారు. భవిష్యత్తులో ఫార్మారంగానికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ప్రపంచ ఫార్మసిస్ట్ డే-నేషనల్ ఫార్మసీ వీక్ 2026 ను పురస్కరించుకొని వరంగల్లో గల కాళోజి కళాక్షేత్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 40 ఫార్మసీ కళాశాల ద్వారా 4000 మందికి పైగా విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొని ఫార్మసి ఉన్నతికి కృషి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణం లో భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వంభరా ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఈ ర్యాలీ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నుంచి కాళోజీ కళాక్షేత్రం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్లు సాగింది. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మసీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఫార్మాసిటీని నెలకొల్పారని చెప్పారు. రాబోయే రోజుల్లో అనేక నూతన సంస్థలు ఈ రంగంలో ప్రవేశించి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని, రీసెర్చ్ డెవలప్మెంట్ బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మాజీ ఎంపీ కూడా చైర్మన్ మాట్లాడుతూ వైద్యరంగంతో దీటుగా ఫార్మసీరంగం అభివృద్ధి చెందడం ద్వారా అనేక నూతన ఔషధాలు తయారీకి అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సలీముల్లా ఖాన్, స్టేట్ కో కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, స్టేట్ కన్వీనర్ డాక్టర్ ఎం వెంకటరమణ, విశ్వంభరా ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సిహెచ్ దేవేందర్ రెడ్డి, సీతఈ సిహెచ్ విశ్వంభర రెడ్డి, తెలంగాణ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీధర్, నరసింహారెడ్డి, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని తెలిపారు.

486.07 ఎకరాల్లో సర్వే పూర్తి.. 80 శాతానికి పైగా పనులు పూర్తి

ఆర్ఐ గోపాల్, జీపీఓ శ్రీవర్ధన్ పర్యవేక్షణలో సర్వే ముమ్మరం

భూ రీసర్వే ప్రక్రియను పరిశీలించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్వప్న

మంగ్రాస్‌పల్లిలో భూ రీసర్వే



లోకల్ గైడ్ వికారాబాద్, జిల్లా ప్రతినిధి,నవంబర్ 17 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీసర్వే కార్యక్రమం వికారాబాద్ జిల్లా బంట్వారం మండల పరిధిలోని మంగ్రాస్‌పల్లి గ్రామంలో వేగంగా కొనసాగుతోంది. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఎంపికైన ఈ గ్రామంలో నవంబర్ 3వ తేదీ నుంచి ప్రారంభమైన భూ రీసర్వే ప్రక్రియ రైతుల సహకారంతో పారదర్శకంగా, పకడ్బందీగా సాగుతోంది.గ్రామ పరిధిలోని మొత్తం 74 సర్వే నంబర్లలో భూ రీసర్వే నిర్వహించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. ఇప్పటివరకు 486.07 ఎకరాల్లో సర్వే పనులు పూర్తి కాగా, మొత్తం పనుల్లో దాదాపు 80 శాతానికి పైగా పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన సర్వే పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు సిబ్బంది కృషి చేస్తున్నారు. మండల తహసీల్దార్ విజయ్ కుమార్ సూచనల మేరకు ఆర్ఐ గోపాల్, జీపీఓ శ్రీవర్ధన్ పర్యవేక్షణలో సర్వే పనులు కొనసాగుతున్నాయి. యువ సర్వేయర్లు రజినీకాంత్, భరత్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో భూముల హద్దులు, విస్తీర్ణం తదితర వివరాలను పరిశీలిస్తూ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా రైతులకు భూ రీసర్వే వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. భూముల హద్దుల విషయంలో భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, భూ రికార్డుల్లో పారదర్శకత పెంపొందించడంతో పాటు రైతులకు తమ భూములపై స్పష్టమైన వివరాలు అందించడమే ఈ రీసర్వే ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొంటున్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా, భూ రీసర్వే ప్రక్రియను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ స్వప్న కూడా హాజరై పరిశీలించారు. సర్వే పనుల పురోగతిని తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా సర్వే సజావుగా సాగేందుకు గ్రామ ఉపసర్పంచ్ రియాజుద్దీన్, రెండో వార్డు సభ్యుడు పంజుగుల మల్లేశం సమన్వయం చేస్తూ సర్వే బృందానికి అవసరమైన సహకారం అందిస్తున్నారు. రైతులందరూ తమ భూములకు సంబంధించిన వివరాలు, పత్రాలతో సర్వే బృందానికి సహకరించాలని, భూముల హద్దుల విషయంలో ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని గ్రామస్థులకు సూచిస్తున్నారు. మిగిలిన సర్వే పనులను కూడా త్వరగా పూర్తి చేసి రైతులకు భూ వివరాలపై స్పష్టత కల్పించే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మోసపూరిత 6గ్యారెంటీలు,420హామీల మేనిఫెస్టో ప్రకటించి నేటికి 3సంవత్సరాలు పూర్తయినా ఏ ఒక్క గ్యారెంటీ,హామీ పూర్తి స్థాయిలో అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బెల్లంపల్లి,మంచిర్యాల మాజీ ఎమ్మెల్యేలు దుర్గం చిన్నయ్య,నడిపెల్లి దివాకర్ రావు లు ఆరోపించారు.మంగళవారం మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు,పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

పేదలకు చేయూత పింఛన్లు అందజేత

ఎమ్మెల్యే మదన్మోహన్



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : సదశివానగర్ మండలంలోని అశోక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సదశివానగర్, గాంధారి, తాడ్వాయి, రామారెడ్డి, రాజంపేట మండలాలకు చెందిన లబ్ధిదారులకు 2040 చేయూత పెన్షన్ల మంజూరు పత్రాలనుఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన పేద కుటుంబాలకు చేయూత పెన్షన్ ఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన బానోత్ సుందర్ లాల్..

ఉద్యమకారుడి కుటుంబానికి అండ!

బండ్ల వెంకటాచారి (వెంకన్న) దశదిన కార్యక్రమానికి 50 కేజీల బియ్యం వితరణ..

సహకరించిన షేక్ గౌసుద్దీన్, బీఆర్ఎస్ నాయకులు

కారేపల్లి, నవంబర్ 17 (లోకల్ గైడ్ న్యూస్): ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ జిల్లా నాయకుడు బానోత్ సుందర్ లాల్ తన ఉదారతను చాటుకున్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బండ్ల వెంకటాచారి (వెంకన్న) అనారోగ్యంతో గత వారం మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. నేడు నిర్వహించనున్న బండ్ల వెంకటాచారి (వెంకన్న) దశదిన కార్యక్రమం సందర్భంగా తనవంతు సహాయంగా 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ సింగరేణి మండల కార్యకర్తల సహకారంతో ఈ సహాయాన్ని అందించారు. ఉద్యమకారుడి కుటుంబానికి కష్ట సమయంలో అండగా నిలవడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ కీలకంగా పాల్గొని సహకరించారు. అలాగే మాదారం గ్రామ మహిళా నాయకురాలు మూడు ఈశ్వరి, భర్మావత్ కోటి, భర్మావత్ భద్రు, రెండో వార్డు సభ్యుడు వేములపల్లి వీరన్న, ఎనిమిదో వార్డు సభ్యుడు అజ్మీరా నర్సింగ్, వీరన్న, జానయ్య, లాలు, తోహిల్, గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

విద్యార్థులకు బ్యాగులు,ప్లేట్లు పంపిణీ





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్ కార్పొరేటర్ గంగవరపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎసిసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,ప్లేట్లు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించి వారి చదువులు,విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం,సహకారం అందించడం ద్వారా వారు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి అవకాశం కల్పించవచ్చని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టిన కార్పొరేటర్ వెంకటేశ్వర్లను అభినందించారు.అదేవిదంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల నియోజకవర్గంలోని కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ కు చెందిన శీలం పద్మ కు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా చికిత్స నిమిత్తం 2లక్షల 50వేల ఎల్ఓసి ఆమె కుటుంబ సభ్యులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత,కార్పొరేటర్లు దోమల సునీత,కాకుల వరలక్ష్మీ,జోగుల సదానందం,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్ర నగర్ లో సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -రాజేంద్ర నగర్ ఏసీపీ శ్రీనివాస్. అవగాహన.



రాజేంద్రనగర్, నవంబర్ 17 (లోకల్ గైడ్): సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజేంద్ర నగర్ ఏ సి పి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. మంగళవారం రాజేంద్ర నగర్ అంబేద్కర్ భవన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏ సి పి) టీ. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని,ఈ సైబర్ నేరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, నకిలీ ఏ పి కే ఫైల్స్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ మోసాలు, ఓ టి పి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని వివరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసోసియేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ డెవలప్‌మెంట్ కమిటీ రాజేంద్రనగర్ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షులు పచ్చ శ్రీనివాసులు, సామాజిక కార్యకర్త డి. ఉమారెడ్డి, కన్వీనర్ పతియారా రాజు, ఉపాధ్యక్షులు ఎస్. పెంటయ్య, జి. బాబు రావు, సి. యాదయ్య, గోలా నారాయణ, జంగయ్య మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లిని సందర్శించిన స్కందా ది స్కూల్ విద్యార్థులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భూదాన్ పోచంపల్లి నవంబర్ 17 (లోకల్ గైడ్) : మేడ్చల్ జిల్లాకు చెందిన స్కందా ది స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మంగళవారం భూదాన్ పోచంపల్లి రూరల్ టూరిజం కాంప్లెక్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టూరిజం పోలీసులు పోచంపల్లి చరిత్ర, భూదాన్ ఉద్యమం, ఇక్కత్ చేనేత ప్రత్యేకత గురించి వివరించారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన పోచంపల్లి ఇక్కత్ చేనేత గురించి, పోచంపల్లి ఇక్కత్ మ్యూజియంలోని చారిత్రక విశేషాల గురించి విద్యార్థులు తెలుసుకున్నారు. చేనేత కార్మికులు మగ్గంపై వస్త్రాలు ఎలా నేస్తారో ప్రత్యక్షంగా చూశారు. అనంతరం విద్యార్థులు పోచంపల్లి టూరిజం పార్కులో సరదాగా గడిపి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో పాటు టూరిజం పోలీసులు రాజశేఖర్, పాపయ్య, శశాంక్, లావణ్య, జాహ్నవి పాల్గొన్నారు.

రాజాపేటలో 100 గ్రాముల గంజాయి స్వాధీనం, నలుగురు అరెస్టాజాపేట,





నవంబర్ 17 (లోకల్ గైడ్):రాజాపేట గ్రామ శివారులో గంజాయి కలిగి ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు రాజాపేట ఎస్ఐ మహమ్మద్ తఖియుద్దీన్ తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.నిందితులు గంజాయిని హైదరాబాద్ లోని ధూల్ పేట్ నుంచి కొనుగోలు చేసి రాజాపేటకు తరలించి వినియోగిస్తూ, విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల వివరాలు :గంగు కార్తీక్ రెడ్డి, 21 సం., వ్యవసాయం, చల్లూరు, రాజాపేట మండలందుబ్బాసి దినేష్, 21 సం., లేబర్, పాముకుంట గ్రామం, రాజాపేట మండలంవెంకటాపురం జాన్, 19 సం., లేబర్, పాముకుంట గ్రామం, రాజాపేట మండలంకట్కూరి రాజు, 20 సం., వ్యవసాయం, బసంతపురం గ్రామం, రాజాపేట మండలంస్వాధీనం చేసుకున్నవి : 100 గ్రాముల గంజాయి, హీరో స్ప్లెండర్ వాహనం, 4 మొబైల్ ఫోన్లుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి తాగే వారిపట్ల, అమ్మే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, యువత గంజాయికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కేసు ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్, అదనపు ఎస్పీ సి.హెచ్. లక్ష్మీనారాయణ, డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం. శంకర్ గారి పర్యవేక్షణలో ఎస్ఐ మహమ్మద్ తఖియుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

మూసీ నది గర్భంలో ఇసుక తవ్వకాలకు అనుమతివ్వొద్దు.

చిత్తలూరు, వంగమర్తి ఇసుక మైనింగ్ ప్రతిపాదనను రద్దు చేయాలి.

సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : మూసీ నది పరివాహక ప్రాంతంలోని చిత్తలూరు, వంగమర్తి గ్రామాల పరిధిలో భారీ స్థాయిలో ఇసుక తవ్వకాలు చేపట్టేందుకు తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేసిన ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు.మండల తహసీల్దార్ కార్యాలయంలోని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ) కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నోటీసు ప్రకారం చిత్తలూరు, వంగమర్తి ఇసుక రీచ్‌ల నుంచి సంవత్సరానికి 2,70,980 క్యూబిక్ మీటర్ల ఇసుక తవ్వేందుకు ప్రతిపాదించడం దారుణమని పేర్కొన్నారు. రూ.4.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుపై నవంబర్ 18న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజల అభ్యంతరాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని కోరారు. మూసీ నది గర్భంలో భారీ స్థాయిలో ఇసుక తవ్వకాలు చేపడితే భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు వ్యవసాయానికి, పర్యావరణ సమతుల్యతకు, నది సహజ ప్రవాహానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న రైతుల జీవనాధారాలను దెబ్బతీసే ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఎందుకు ముందుకు తెస్తోందని ప్రశ్నించారు.ప్రజల సహజ వనరులను కాపాడాల్సిన ప్రభుత్వ సంస్థలే వాటిని విధ్వంసం చేసే ప్రతిపాదనలు తీసుకురావడం సరైంది కాదన్నారు.ప్రజాభిప్రాయ సేకరణను కేవలం మొక్కుబడిగా నిర్వహించి ఇసుక తవ్వకాలకు అనుమతులు మంజూరు చేస్తే ప్రజా ఉద్యమాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిత్తలూరు, వంగమర్తి ఇసుక రీచ్‌ల ప్రతిపాదనను తక్షణమే రద్దు చేయాలని, సంబంధిత జీవోను ఉపసంహరించుకోవాలని, పర్యావరణ ప్రభావ అంచనా నివేదికతో పాటు ప్రభుత్వ రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర నిపుణుల ద్వారా భూగర్భ జలాలు, వ్యవసాయం, పర్యావరణంపై ప్రభావాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని కోరారు.మూసీ నదిని, రైతుల జీవనాధారాలను కాపాడేందుకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 18న అధికారులు నిర్వహించే అభిప్రాయ సేకరణలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గజ్జి రవి, వేముల శంకర్, డివిజన్ నాయకులు సిలువేరు జానయ్య, కుంభం వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల రాములు, బోడ శంబయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

సత్తుపల్లి పట్టణంలో కొత్త చేయూత పింఛనుల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి



సత్తుపల్లి, నవంబర్ - 17: లోకల్ గైడ్ : పేదల ప్రజల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి మునిసిపల్ పరిధిలోని లబ్ధిదారులకు మంత్రి కొత్త చేయూత పింఛనుల మంజూరు పత్రాలను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పేదవాడి కష్టం ఎరిగి, వారికి ఏది చేస్తే మేలు జరుగుతుందో అటువంటి సంక్షేమ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామన్నారు. పేదింటి ఆడబిడ్డకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందిస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు అందజేయడంతో పాటు, పెద్దోళ్ళు తినే సన్నబియ్యాన్ని పేదింటి ఆడబిడ్డలు కూడా తినాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.కోటి మంది డ్వాక్రా మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో గడిచిన 33 నెలల్లో రూ. 73 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇళ్లు అందించే



బృహత్తర కార్యక్రమం కింద మొదటి విడతలో 4.5 లక్షలు, రెండవ విడతలో 2.5 లక్షలు, హైదరాబాదులో లక్ష ఇళ్లు కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను రూ. 40 వేల కోట్ల వ్యయంతో పేద మహిళలకు ఇళ్లు కట్టించుకునేందుకు ఇస్తున్నామన్నారు. పేదవారికి విద్య, వైద్య రంగాల్లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తోందనీ మంత్రి అన్నారు. ?దీపావళి నాడు ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా, గడిచిన 10 సంవత్సరాలుగా ఆసరా పింఛన్లు అందక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల కొత్త పింఛన్లు అందించే కార్యక్రమం అమలుచేస్తున్నామన్నారు. ?సత్తుపల్లి మునిసిపాలిటీ హెడ్‌క్వార్టర్స్‌లో సుమారు 1,252 చేయూత పింఛన్లను ప్రతి నెలా రూ. 2 కోట్ల 18 లక్షల చొప్పున పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పింఛనుదారులు ఎవరైనా మృతి చెందితే, వారి కుటుంబ సభ్యులకు ఆటోమేటిక్‌గా పింఛను వర్తింపజేసే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ?గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు పంపిణీ చేయగా, వాటిని పంటపొలాల్లో రక్షణకు వాడారే తప్ప ఆడబిడ్డలు ఎవ్వరు కట్టుకోలేదని, ఈ ప్రభుత్వం పేద ఆడబిడ్డలకు పాలపిట్ట రంగు చీరలు అందించిందని, రాబోయే రోజుల్లో నవంబర్ 19న ఆడబిడ్డలకు చిలకపచ్చ చీరలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు సుమారు 72 వేల ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేయడం జరిగిందని అన్నారు. ఇది పేదల ప్రభుత్వం అని, పేదల పక్షాన నిలబడి వారి అవసరాలను గుర్తించి సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి గత ప్రభుత్వం చేసిన రూ. 8 లక్షల కోట్ల అప్పులు మిగిలించగా, ప్రజలందరిపై లక్షల రూపాయల భారం ఉండిందన్నారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెనకడుగు వేయకుండా పాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అనేక కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ?మహిళలందరికీ మేలు చేకూరుస్తూ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఒక్కో ఏడాదికి రూ. 7 వేల కోట్ల ఖర్చు ప్రభుత్వ భరిస్తోందని తెలిపారు. గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతోందన్నారు. రేషన్ ద్వారా సన్నబియ్యం అందించేందుకు సుమారు రూ. 13 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, అలాగే 70 వేల కొత్త ఉద్యోగాలను కల్పించామని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్ల మంజూరు చేయబడుతున్నాయని, ఇందుకోసం ఇప్పటికే రూ. 40 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గతంలో పెన్షన్లు ఇవ్వలేదని ప్రశ్నించిన వారికే నేడు నిరాటంకంగా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. ?కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పేదల ప్రభుత్వమని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందని ఎంపీ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తదుపరి విడతలు కూడా క్రమంగా కొనసాగుతాయని, ప్రజల ప్రతి సమస్యకు ప్రభుత్వం స్పందించి అండగా నిలుస్తుందని అన్నారు.

కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ,

సత్తుపల్లి మునిసిపాలిటీ పరిధిలో ప్రస్తుతం కొత్తగా మరో 1,252 పింఛన్లను అదనంగా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా విచారించి, ఎటువంటి పరిమితులు విధించకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఈసారి పింఛన్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఎంతోకాలంగా దరఖాస్తు చేసుకుని, సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమందికి నేడు న్యాయం జరిగిందని, లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని తెలిపారు. దివ్యాంగులకు నెలకు రూ. 4,016 చొప్పున, ఇతర అన్ని రకాల పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ . 2,016 చొప్పున అందిస్తున్నామని తెలిపారు.?ఈ ఆర్థిక సహాయం ద్వారా లబ్ధిదారులు ఎవరిపైనా ఆధారపడకుండా ఆత్మగౌరవంతో, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, గత పదేళ్లుగా నూతన పింఛన్ల కోసం ఎంతో మంది పేదలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారి పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ నేడు కొత్త పింఛన్లను పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో నిధులు మంజూరు చేస్తూ, అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు, కల్లుగీత కార్మికులు మరియు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆసరాగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత అన్నలా ఆలోచించి పింఛన్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర హామీలను కూడా ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని, మొదటి విడతలో 3,500 ఇళ్లు ఇచ్చామని, రెండో విడతలో మరో 2,500 ఇళ్లు ఇవ్వబోతున్నామని తెలిపారు. కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని, తద్వారా పేదలకు సన్నబియ్యం అందించి కడుపునిండా అన్నం పెడుతున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ద్వారా పేద కుటుంబాలకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలిగిందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో పాటు సన్నధాన్యానికి బోనస్ ఇస్తూ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను నమ్మవద్దని, ప్రతి ఇంటికీ కనీసం రెండు నుంచి మూడు సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతోందని ఎమ్మెల్యే అన్నారు. గత వరదల సమయంలో నష్టపోయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల బాధితుల సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. పదవులు ఉన్నా లేకపోయినా గత 25-30 ఏళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ సేవ చేస్తున్నామని, భవిష్యత్తులోనూ మీ ఆశీర్వాదంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఇంచార్జి డీఆర్డీవో శిరీష, మున్సిపల్ చైర్‌పర్సన్ రోహీనా బేగం, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ చల్లగుల్ల నరసింహారావు, సత్తుపల్లి మునిసిపల్ కమిషనర్ నర్సింహా, మండల తహసీల్దార్ రవికుమార్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం కోసం పెద్దన్న పాత్ర పోషిస్తున్న ప్రజా ప్రభుత్వం

ఇందిరమ్మ జీవిత బీమా పేద ప్రజల జీవితాల్లో ఒక సువర్ణ అధ్యాయం ...

ఈనెల 19 న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి నుండి ఆరంభించనున్న రాష్ట్ర ప్రభుత్వం.

రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయం..



లోకల్ గైడ్ న్యూస్ 17 కొందుర్గ్ : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను దేశములో ఎక్కడ లేని విధంగా అమలుచేస్తూ ప్రజల జీవితాలలో ఉజ్వల కాంతి వెలుగును నింపుతుంది ప్రజాసంక్షేమం కోసం రాష్ట్రంలో ప్రత్యేక పథకాలతో రాష్ట్ర ప్రజలకు పెద్దన్నగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఉక్కు సంకల్పంతో పనిచేస్తున్నారు ప్రభుత్వం కొలువు దీరిన నాటి నుండి నేటి వరకు చిత్త శుద్ధితో ప్రజా సేవకు అంకితం అయ్యారు ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం మరింతగా గొప్ప సహాయం చేయాలని సంకల్పించి ఈనెల 19 నుండి మరిన్ని ప్రత్యేక సంక్షేమ పథకాలను పట్టాలెక్కించనుంది....

స్వర్గీయ ప్రధాని ఇందిరమ్మ పేరుతో జీవిత బీమా పథకం..

ఈ నెల 19 న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని,ఇందిరమ్మ. జీవిత బీమా పథకం ప్రారంభించనుంది,తెలంగాణ

ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఒక ఆర్థిక భరోసా కింద ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుంది ఈ పథకం రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా వర్తించాలని ప్రధాన లక్ష్యంతో పనిచేస్తోంది ప్రభుత్వం కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా భరోసా కల్పించడం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశ్యం.రాష్ట్రంలోని రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 5 లక్షల జీవిత బీమా ప్రయోజనం అందిస్తోంది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కుటుంబాన్ని పోషించే ప్రధాన వ్యక్తి ఆకస్మికంగా మరణిస్తే, ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ బీమా రక్షణ కవచాన్ని కల్పిస్తుంది.ఈ పథకం ప్రీమియం రూపాయలను మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది...

ప్రధాన అంశాలు.....

ఇందిరమ్మ జీవిత బీమా మొత్తం: ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కవరేజీ లభిస్తుంది. ఈ నెల నవంబర్ 19, 2026 నుండి అధికారికంగా ప్రారంభం కానుంది, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రామాల్లో ప్రత్యేక ప్రచార చాటింపు ద్వారా ప్రజలకు గ్రామ పంచాయితీ సమాచారం అందిస్తోంది ఈ పథకం కుల,మత,ఆర్థిక స్థితి గతులతో సంబంధం లేకుండా పేద,మధ్య తరగతి ధనిక అని తేడా లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల రేషన్ కార్డు కలిగిన/కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుంది కుటుంబంలో పనిచేసే ప్రధాన వ్యక్తి వయస్సు 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. కుటుంబంలో ఒకరు మాత్రమే,ఈ పథకం వర్తింపు,, కుటుంబంలో ఒక వ్యక్తికి బీమా వర్తిస్తుంది ఒకటికి మించి సంపాదించే సభ్యులు ఉన్న కుటుంబాల్లోఎవరి పేరు మీద బీమా తీసుకువాలో కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవచ్చు.నామినీలు: పాలసీదారుడు ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చు బీమా మొత్తాన్ని ఎవరెవరికి ఎంత శాతంలో పంచాలో కూడా సూచించవచ్చు వయస్సు వివరాల నమోదు కోసం అధికారులు ఆధార్ కార్డ్ ను ప్రామాణికంగా తీసుకుంటారూ.....

మునుగోడు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలోఘనంగా షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు

నిజాయితీ జర్నలిజానికి ప్రతీక షోయబుల్లాఖాన్

మునుగోడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సామాజిక ,పర్యావరణ ఉద్యమ నాయకులు

జీడిమెట్ల రవీందర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ప్రముఖ పాత్రికేయుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలను మునుగోడు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, సామాజిక, పర్యావరణ ఉద్యమ నాయకులు జీడిమెట్ల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త